TELANGANA RISING
CURE - PURE - RARE

www.hamsakalam.com
PRGI: TGTEL/26/A3129
సంచలన తెలుగు దినపత్రిక

హంస కలం వార్త

HAMSA KALAM VARTA
చీఫ్ ఎడిటర్: వడ్ల మధుసూదన్ చారి

EDITOR :VADLA MADHUSUDHAN CHARY MEDCHAL /MALKAJGIRI VOLUME:1 ISSUE:74 SUNDAY ,JULY 26,2026 PAGES:8 COST: 4 /-

ఎడిటర్ : వడ్ల మధుసూదన చారి మేడ్చల్ /మల్కాజిగిరి సంపుటి : 1 సంచిక : 74 ఆదివారం 26 జూలై 2026 పేజీలు :8 వెల: 4/-

క్యాంపస్‌లలో డ్రగ్స్ పై ఉక్కుపాదం.. సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు

- విద్యాసంస్థల్లో డ్రగ్స్ పై ఉక్కుపాదం మోపాలని సీఎం రేవంత్ ఆదేశం
- క్యాంపస్‌లలో డ్రగ్స్ ఘటనలకు కాలేజీ యాజమాన్యాలదే బాధ్యత
- డ్రగ్స్ సమాచారం కోసం టోల్ ఫ్రీ నెంబర్లు, క్యూఆర్ కోడ్ల ఏర్పాటుకు సూచన
- అవసరమైతే డ్రగ్స్ నియంత్రణకు కొత్త చట్టం తీసుకురావాలని యోచన
- గుర్తించడం, చికిత్స, శిక్షించడం అనే మూడు దశల వ్యూహం అమలు

2

ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా

హంస కలం వార్త : కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేశారు. నీట్ పోటీ పరీక్షలో పేపర్ లీక్, పరీక్షల నిర్వహణపై తలెత్తిన వివాదాలు, విద్యార్థుల ఆందోళనల నేపథ్యంలో మిగతా2లో

హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ కుదేలైందనే ప్రచారంలో నిజం లేదు

-ఉద్దేశపూర్వకంగా కొందరు గోబెల్స్ ప్రచారం చేస్తున్నారన్న పొంగులేటి

కాంగ్రెస్ పాలనలో 20 శాతం వరకు రియల్ ఎస్టేట్ అభివృద్ధి చెందిందని వెల్లడి

హైదరాబాద్ అభివృద్ధికి ప్రణాళికాబద్ధమైన చర్యలు చేపడుతున్నామన్న మంత్రి

హంస కలం వార్త: హైదరాబాద్‌తో పాటు తెలంగాణ రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగం కుదేలైందంటూ కొంత మంది ఉద్దేశపూర్వకంగా గోబెల్స్ ప్రచారం చేస్తున్నారని, ఇందులో ఏమాత్రం నిజం లేదని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. స్టాంప్స్, రిజిస్ట్రేషన్ శాఖ వద్ద ఉన్న స్పష్టమైన గణాంకాలే ఇందుకు నిదర్శనమని అన్నారు. గత రెండున్నరేళ్ల ప్రజా ప్రభుత్వ పాలనలో 15 నుంచి 20 శాతం రియల్ ఎస్టేట్ అభివృద్ధి జరిగిందని, ప్లాట్ల విక్రయాలు ఏకంగా 40 శాతం వరకు పెరిగాయని వెల్లడిం చారు. గత పదేళ్ల పాలనతో పోలిస్తే 2లో

రాహుల్ పోరాటం, విద్యార్థుల ఐక్యత వల్ల కేంద్రం దిగివచ్చింది

కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ అప్రజాస్వామిక విధానాలపై సాధించిన గొప్ప గెలుపన్న పొన్నం

కేంద్రంపై ఉన్న వ్యతిరేకతకు ఇది నిదర్శనమని వ్యాఖ్య

హంస కలం వార్త: కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం విద్యార్థులు, ఉద్యమకారుల విజయమని తెలంగాణ రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. ఇది అప్రజాస్వామిక విధానాలపై సాధించిన గొప్ప గెలుపని ఆయన అభివర్ణించారు. రాహుల్ గాంధీ పోరాటం, దేశవ్యాప్తంగా విద్యార్థులు చూపిన ఐక్యత వల్ల 2లో

తాగునీటి సమస్య పరిష్కారానికి 100 రోజుల యాక్షన్ ప్లాన్ సిద్ధం

హంస కలం వార్త : మిషన్ భగీరథపై మంత్రి సీతక్క శనివారం రాష్ట్ర సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. తాగునీటి సమస్యలు రాకుండా 100 రోజుల యాక్షన్ ప్లాన్ సిద్ధంగా ఉందన్నారు. సింగూరు, పాలేరు నీటి నిల్వలపై నిరంతరం పర్యవేక్షించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రోజువారీ రిజర్వాయర్ల నీటిమట్టాలను సమీక్షించాలని సూచించారు. స్థానిక నీటి వనరులను వినియోగించేలా కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. బోర్‌వెల్స్ వద్ద రీఛార్జింగ్ పిట్స్, రైన్‌వాటర్ హార్వెస్టింగ్ పనులు వేగవంతం చేయాలని తెలిపారు. గ్రామాల వారీగా వాట్సాప్ గ్రూపులతో నీటి సరఫరాపై సమాచారం అందించాలని మంత్రి మిగతా2లో

ఉజ్జయిని మహంకాళి బోనాలు..

అధికారులకు తలసాని కీలక సూచనలు

ఆగస్టు 2న సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాలు

వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించిన తలసాని శ్రీనివాస్

పోలీసుల పాత్ర అత్యంత కీలకమన్న తలసాని

సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాల జాతరను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలని బీఆర్ఎస్ నేత, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆదేశించారు.

మైక్రో ఇరిగేషన్ కంపెనీలతో మంత్రి తుమ్మల భేటీ..

రైతులకు అండగా నిలవాలని పిలుపు..

హంస కలం వార్త : తెలంగాణ సచివాలయంలో మైక్రో ఇరిగేషన్ కంపెనీలతో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమావేశమయ్యారు. ఎల్-నినో సమయంలో రైతులకు అండగా నిలవాలని మైక్రో ఇరిగేషన్ కంపెనీలకు తుమ్మల పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎల్-నినో సవాళ్లకు డ్రిప్, తుంపర సేద్యమే పరిష్కార మార్గమని ఆయన పేర్కొన్నారు. డ్రిప్ వ్యవస్థల ఏర్పాటును వేగవంతం చేయాలని ఆ కంపెనీలకు మంత్రి సూచించారు. మిగతా2లో

ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై బండి సంజయ్..

ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాను ప్రశంసించిన బండి సంజయ్

ఇది బీజేపీ 'దేశమే ముందు' అనే సిద్ధాంతానికి నిదర్శనమన్న కేంద్రమంత్రి

పదవులు శాశ్వతం కాదని, ప్రజా విశ్వాసమే ముఖ్యమని వ్యాఖ్య



కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేసిన నేపథ్యంలో, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

హైడ్రా కమిషనర్‌పై హైకోర్టు తీవ్ర ఆగ్రహం..

- హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌పై తెలంగాణ హైకోర్టు తీవ్ర ఆగ్రహం
- పదేపదే ధిక్కరణ పిటిషన్లు వచ్చినా తీరు మారలేదని వ్యాఖ్య
- క్షమాపణ చెప్పి, భూవివాదంలో తలదూర్చబోమని హామీ ఇవ్వాలని ఆదేశం
- ఏజీ కోరడంతోనే కస్టడీకి ఆదేశించలేదని ఘాటు వ్యాఖ్యలు

హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ వ్యవహారశైలిపై తెలంగాణ హైకోర్టు మరోసారి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఒకే వివాదంపై మూడుసార్లు కోర్టు ధిక్కరణ

2

క్యాంపస్‌లలో డ్రగ్స్ పై ఉక్కుపాదం.. సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు

ముఖ్యంగా విద్యాసంస్థలు, కళాశాలల ప్రాంగణాల్లో మాదకద్రవ్యాల వినియోగాన్ని అరికట్టేందుకు కఠిన నిబంధనలు అమలు చేయాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో ఆయన ఈ మేరకు కీలక మార్గదర్శకాలు జారీ చేశారు. కళాశాల ప్రాంగణాల్లో మాదకద్రవ్యాలకు సంబంధించి ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకున్నా, సంబంధిత యాజమాన్యాలనే బాధ్యులను చేయాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. డ్రగ్స్ నియంత్రణ విషయంలో యాజమాన్యాలకు అధికారాలు కల్పించడంతో పాటు, వారిని బాధ్యులను కూడా చేయాలని పేర్కొన్నారు. విద్యార్థుల ప్రవర్తనలో మార్పులను ఎప్పటికప్పుడు గమనించేందుకు ప్రతి కళాశాలలో ఒక ప్రత్యేక విభాగాన్ని (సెల్) ఏర్పాటు చేయాలని సూచించారు. మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారాన్ని గోప్యంగా, సులభంగా చేరవేసేందుకు విద్యాసంస్థల్లో టోల్-ఫ్రీ నంబర్లు, ప్రత్యేక క్యూఆర్ కోడ్‌లను ఏర్పాటు చేసే అంశాలను పరిశీలించాలని అధికారులను కోరారు. క్యాంపస్ పరిసరాల్లో జరిగే అనుమానాస్పద కార్యకలాపాలపై నిరంతర నిఘా ఉంచేలా పటిష్ట వ్యవస్థను రూపొందించాలని ఆదేశించారు. డ్రగ్స్ బారిన పడిన వారిని గుర్తించడం, వారిని డీ-ఎడిక్షన్ కేంద్రాలకు పంపడం, తదనంతరం నేరస్తులను కఠినంగా శిక్షించడం అనే మూడంచెల వ్యూహాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. మాదకద్రవ్యాల కేసుల్లో పదేపదే నిందితులుగా మారుతున్న వారిపై మరింత కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు అవసరమైతే మరిన్ని పటిష్టమైన నిబంధనలతో కొత్త చట్టాన్ని తీసుకువచ్చే అంశాన్ని పరిశీలించాలని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి దిశానిర్దేశం చేశారు.

ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా

ఆందోళనల నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకుంది. నీట్ పరీక్ష ప్రశ్నా పత్రం లీక్ వెలుగులోకి రావడంతో కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు వచ్చాయి. దేశవ్యాప్తంగా వేలాది మంది విద్యార్థులు నిరసనలు చేపట్టి, పేపర్ లీక్‌లపై కఠిన చర్యలు తీసుకోవాలని, అలాగే కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం పరీక్షల వ్యవస్థలో సంస్కరణలకు శ్రీకారం చుట్టింది. పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (ప్రివెన్షన్ ఆఫ్ అన్‌ఫెయిర్ మీన్స్) సవరణ బిల్లు--2026 ముసాయిదాను విడుదల చేసి, పేపర్ లీక్‌లు, పరీక్షల అక్రమాలపై కఠిన శిక్షలు, భారీ జరిమానాలు, ఫాస్ట్ ట్రాక్ కోర్టులు, కాలపరిమితిలో విచారణ వంటి కీలక నిబంధనలను ప్రతిపాదించింది. అంతేకాదు, మరో అడుగు ముందుకు వేసి కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం ఇప్పుడు ఈ వివాదానికి శాశ్వత పరిష్కారంగా నిలిచింది. మరోవైపు, ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాతో కేంద్ర మంత్రివర్గంలో విద్యాశాఖ బాధ్యతలను ఎవరు చేపడతారనే అంశంపై ఆసక్తి నెలకొంది. త్వరలోనే కొత్త విద్యాశాఖ మంత్రిని నియమించే అవకాశం ఉంది. అయితే రాజీనామాపై కేంద్ర ప్రభుత్వం నుంచి అధికారిక ప్రకటన, రాష్ట్రపతి ఆమోదం, తదుపరి బాధ్యతల కేటాయింపుపై పూర్తి వివరాలు వెలువడాల్సి ఉంది. ఇదిలా ఉండగా, విద్యార్థి సంఘాలు ఈ పరిణామాన్ని స్వాగతిస్తూ, పరీక్షల వ్యవస్థలో పారదర్శకత, బాధ్యులపై కఠిన చర్యలు, దీర్ఘకాలిక సంస్కరణలు అమలు చేయాలని కేంద్రాన్ని కోరుతున్నాయి.

హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ కుదేలైందనే ప్రచారంలో నిజం లేదు

గత రెండున్నరేళ్ల ప్రజా ప్రభుత్వ పాలనలో 15 నుంచి 20 శాతం రియల్ ఎస్టేట్ అభివృద్ధి జరిగిందని, ప్లాట్ల విక్రయాలు ఏకంగా 40 శాతం వరకు పెరిగాయని వెల్లడించారు. గత పదేళ్ల పాలనతో పోలిస్తే ఈ రెండున్నరేళ్లలోనే రెసిడెన్షియల్ మార్కెట్ విశేషంగా పుంజుకుందని తెలిపారు. 2004-2014 మధ్య నాటి కాంగ్రెస్ ముఖ్యమంత్రుల దూరదృష్టి వల్లే ఓఆర్ఆర్, అంతర్జాతీయ విమానాశ్రయం, ఐటీ సెక్టార్ అభివృద్ధితో హైదరాబాద్ రోల్ మోడల్‌గా మారి ప్రపంచ దృష్టిని ఆకర్షించిందని మంత్రి గుర్తుచేశారు. ఇటీవలి దావోస్ పర్యటనలో కూడా పలువురు అంతర్జాతీయ పారిశ్రామికవేత్తలు నగరంలో పెట్టుబడులకు ఆసక్తి చూపారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో హైదరాబాద్ అభివృద్ధికి ప్రణాళికాబద్ధమైన చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగా రూ.7 వేల కోట్లతో మూసీ ప్రక్షాళన, సుందరీకరణ ప్రాజెక్టును చేపడుతున్నామని... తొలి విడత 28 కిలోమీటర్ల పరిధికి వారం పది రోజుల్లో టెండర్లు పిలవనున్నట్లు వెల్లడించారు. అలాగే పాతబస్తీని కలుపుతూ రెండో విడతగా రూ.24 వేల కోట్ల వ్యయంతో 76 కిలోమీటర్ల మేర మెట్రో విస్తరణ, ఆర్ఆర్ఆర్ నుంచి ఓఆర్ఆర్‌లను కలుపుతూ రేడియల్ రోడ్ల నిర్మాణ ప్రతిపాదనలు సిద్ధమవుతున్నాయని తెలిపారు. రాష్ట్రంలో భూముల భద్రత, భరోసా కోసం 'భూభారతి' చట్టాన్ని అందుబాటులోకి తెచ్చామని, దానిలోని చిన్నపాటి సాఫ్ట్‌వేర్ సమస్యలను మరో 15-20 రోజుల్లో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అలాగే జీహెచ్ఎంసీ/కోర్ పరిధిలోని పేదల కోసం తొలి విడతగా లక్ష ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. రియల్ ఎస్టేట్ ప్రతినిధుల కోరిక మేరకు అనుమతుల ప్రక్రియలో 'ఫాస్ట్ ట్రాక్' సౌకర్యాన్ని కల్పించేందుకు ప్రయత్నిస్తామని మంత్రి భరోసా ఇచ్చారు.

రాహుల్ పోరాటం, విద్యార్థుల ఐక్యత వల్ల కేంద్రం దిగివచ్చింది

కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం విద్యార్థులు, ఉద్యమకారుల విజయమని తెలంగాణ రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. ఇది అప్రజాస్వామిక విధానాలపై సాధించిన గొప్ప గెలుపని ఆయన అభివర్ణించారు. రాహుల్ గాంధీ పోరాటం, దేశవ్యాప్తంగా విద్యార్థులు చూపిన ఐక్యత వల్ల కేంద్ర ప్రభుత్వం దిగిరాక తప్పలేదని తెలిపారు. భవిష్యత్తులో విద్యార్థుల జీవితాలతో ఆడుకోవద్దనే బలమైన గుణపాఠం కేంద్రానికి దక్కిందని స్పష్టం చేశారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వ పతనానికి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామానే మొదటి మెట్టు అని పొన్నం ప్రభాకర్ విమర్శించారు. విద్యార్థుల నిరసనలను అణచివేసేందుకు విద్యుత్ సరఫరా నిలిపివేసి, మెట్రో సేవలు బంద్ చేసి, లాఠీ ఛార్జీలు జరిపినా వెరవకుండా వేలాది మంది విద్యార్థులు ధర్నాలో పాల్గొనడం కేంద్రంపై ఉన్న తీవ్ర వ్యతిరేకతకు నిదర్శనమని అన్నారు. ఉద్యమించి విజయం సాధించిన విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ, భవిష్యత్తులోనూ ప్రజావ్యతిరేక విధానాలపై ఇదే రీతిలో ఐక్యంగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు.

తాగునీటి సమస్య పరిష్కారానికి 100 రోజుల యాక్షన్ ప్లాన్ సిద్ధం: మంత్రి సీతక్క

హైదరాబాద్, జులై 25: మిషన్ భగీరథపై మంత్రి సీతక్క శనివారం రాష్ట్ర సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. తాగునీటి సమస్యలు రాకుండా 100 రోజుల యాక్షన్ ప్లాన్ సిద్ధంగా ఉందన్నారు. సింగూరు, పాలేరు నీటి నిల్వలపై నిరంతరం పర్యవేక్షించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రోజువారీ రిజర్వాయర్ల నీటిమట్టాలను సమీక్షించాలని సూచించారు. స్థానిక నీటి వనరులను వినియోగించేలా కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. బోర్‌వెల్స్ వద్ద రీఛార్జింగ్ పిట్స్, రైన్‌వాటర్ హార్వెస్టింగ్ పనులు వేగవంతం చేయాలని తెలిపారు. గ్రామాల వారీగా వాట్సాప్ గ్రూపులతో నీటి సరఫరాపై సమాచారం అందించాలని మంత్రి సూచనలు చేశారు. మహిళా సంఘాలు, సర్పంచ్‌లు, వార్డు సభ్యుల సమన్వయంతో నీటి నిర్వహణ చేపట్టాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రజలకు తాగునీటి ఇబ్బందులు రాకూడదని మంత్రి స్పష్టం చేశారు. దేశవ్యాప్తంగా ఎల్‌నీనో పరిస్థితులు ఉన్నాయని.. ఆ ప్రభావం తెలంగాణ మీద కూడా ఉందని మంత్రి తెలిపారు. మిషన్ భగీరథ అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. తాగునీటి సమస్యలు తలెత్తకుండా ప్రతి 15 రోజులకు ఒకసారి సమీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. అశ్రద్ధ, అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదని.. చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. 16వ ఆర్థిక సంఘం నిధులను తాగునీటి అవసరాల కోసం వెచ్చించుకోవచ్చని తెలిపారు. తాగునీటికి మొదటి ప్రాధాన్యం నివ్వాలని కేంద్రం గైడ్‌లైన్స్ కూడా ఇచ్చిందన్నారు. ఎక్కడైనా గ్రామాల్లో తాగునీటి సమస్యలు ఏర్పడితే ఆర్థిక సంఘం నిధులతో మంచినీటిని సరఫరా చేయాలని మంత్రి ఆదేశించారు. ఎలాంటి పరిస్థితులు ఎదురైనా తాగునీరు ఇవ్వలేని పరిస్థితుల్లో ఉండొద్దన్నారు. పైప్ లీకేజీలు, రిపేర్ల కారణంగా ఏదైనా ఒక రోజు నీటిని సరఫరా చేయలేని పరిస్థితుల్లో.. గ్రామస్థులకు ముందుగానే సమాచారం ఇవ్వాలని, అందుకు అనుగుణంగా ప్రజలు సంసిద్ధంగా ఉంటారని చెప్పారు. ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో మిషన్ భగీరథ ఇంజనీర్లు మరింత జవాబుదారితనంగా ఉండాలని తెలిపారు. 2023లో కూడా ఇలాంటి పరిస్థితి ఎదురైనప్పుడు సమర్థవంతంగా పనిచేసి ఎక్కడా తాగునీటి సమస్య లేకుండా చేశామని గుర్తుచేశారు. ఎల్‌నినో పరిస్థితులను సవాళ్లుగా తీసుకొని ఎలాంటి సమస్యలు లేకుండా అధిగమించాలని అధికారులకు సీతక్క సూచించారు. కొన్ని గ్రామాల్లో పరిస్థితులు కాస్త ప్రతికూలంగా ఉన్నాయని.. అక్కడ వారం రోజులలోపు ప్రత్యామ్నాయ ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. మిషన్ భగీరథతో అనుసంధానం చేయని ఆదివాసి గిరిజన గ్రామాల్లో ఏఈలు పర్యటించి వారం రోజుల్లో నివేదిక సమర్పించాలన్నారు. మండల వారీగా సర్పంచ్‌లతో ఏఈలు సమావేశం కావాలని.. మండలంలో జరుగుతున్న మంచినీటి సరఫరాపై సమీక్షా సమావేశం నిర్వహించాలని మంత్రి సీతక్క ఆదేశించారు.

మైక్రో ఇరిగేషన్ కంపెనీలతో మంత్రి తుమ్మల భేటీ.. రైతులకు అండగా నిలవాలని పిలుపు..

తెలంగాణ సచివాలయంలో మైక్రో ఇరిగేషన్ కంపెనీలతో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమావేశమయ్యారు. ఎల్-నినో సమయంలో రైతులకు అండగా నిలవాలని మైక్రో ఇరిగేషన్ కంపెనీలకు తుమ్మల పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎల్-నినో సవాళ్లకు డ్రిప్, తుంపర సేద్యమే పరిష్కార మార్గమని ఆయన పేర్కొన్నారు. డ్రిప్ వ్యవస్థల ఏర్పాటును వేగవంతం చేయాలని ఆ కంపెనీలకు మంత్రి సూచించారు. పెండింగ్‌లో ఉన్న డ్రిప్ పనులకు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. బీఎంఎస్, బీఓక్యూలను పూర్తి చేసి వెంటనే అనుమతుల కోసం పంపాలని ఆదేశించారు. క్షేత్రస్థాయి పరిశీలన, పరిపాలనా అనుమతుల్లో జాప్యానికి తావివ్వొద్దని మంత్రి తుమ్మల సూచించారు. డ్రిప్ వ్యవసాయ పద్ధతిలో తక్కువ నీరు, విద్యుత్ ఉపయోగించి అధిక దిగుబడి సాధించవచ్చని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. పంటల వైవిధ్యీకరణకు మైక్రో ఇరిగేషన్ కీలకమని అన్నారు. ఆయిల్‌పామ్ సాగుకు డ్రిప్ సదుపాయాలను వెంటనే కల్పించాలని మైక్రో ఇరిగేషన్ కంపెనీలకు హుకుం జారీ చేశారు. అవగాహన కార్యక్రమాల్లో ఆయా కంపెనీలు తప్పనిసరిగా పాల్గొనాలని, పెండింగ్ బిల్లుల చెల్లింపునకు కృషి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. గత రెండేళ్లలో మైక్రో ఇరిగేషన్ కంపెనీలకు కాంగ్రెస్ ప్రభుత్వం రూ.400 కోట్లు చెల్లించిందని ఈ సందర్భంగా వెల్లడించారు. కంపెనీల పనితీరుపై జిల్లాల వారీగా నిరంతర సమీక్ష నిర్వహిస్తామని పేర్కొన్నారు. సూక్ష్మ సాగునీటి విస్తరణలో దేశానికి తెలంగాణ ఆదర్శంగా నిలవాలని మంత్రి తుమ్మల ఆకాంక్షించారు.

ఉజ్జయిని మహంకాళి బోనాలు..

ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆదేశించారు. ఆగస్టు 2న జరగనున్న బోనాల ఉత్సవాల నిర్వహణపై ఆలయ ప్రాంగణంలో ఈరోజు వివిధ శాఖల అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. అంతకుముందు ఆలయ పరిసరాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా తలసాని మాట్లాడుతూ... అమ్మవారి దర్శనం, బోనాల సమర్పణ కోసం రాష్ట్రం నలుమూలల నుంచి లక్షలాది మంది భక్తులు తరలివస్తారని పేర్కొన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడటంలో పోలీసుల పాత్ర అత్యంత కీలకమని, శాంతిభద్రతల పరిరక్షణకు అదనపు బలగాలను మోహరించడంతో పాటు అత్యాధునిక సీసీ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. ఆగస్టు 2న బోనాలు, ఆగస్టు 3న సాయంత్రం జరిగే ఫలహార బండ్ల ఊరేగింపు పూర్తయ్యే వరకు ట్రాఫిక్ డైవర్షన్లు సమర్థవంతంగా అమలు చేయాలని స్పష్టం చేశారు. అలాగే వర్షాలు సమృద్ధిగా కురిసి ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఇదిలా ఉండగా, జాతర సందర్భంగా మహంకాళి అమ్మవారికి సమర్పించే ప్రత్యేక చీర తయారీ పనులను తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆలయంలో పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సమీక్షా సమావేశంలో ఆలయ ఈవో మనోహర్ రెడ్డి, లా అండ్ ఆర్డర్ ఏసీపీ శ్రీధర్, జోనల్ కమిషనర్ మంగతాయారు, హెల్త్ ఆఫీసర్ వర్షితతో పాటు వివిధ శాఖల అధికారులు, ఆర్య సమాజ్, డెక్కన్ మానవ సేవా సమితి ప్రతినిధులు పాల్గొన్నారు.

ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై బండి సంజయ్.. 'దేశమే ముందు' అని ప్రశంస

కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేసిన నేపథ్యంలో, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సామాజిక మాధ్యమ వేదికగా స్పందించారు. ఇది బీజేపీ అనుసరించే "దేశం మొదట, పార్టీ తర్వాత, వ్యక్తిగతం ఆఖరు" అనే మూల సిద్ధాంతానికి నిదర్శనమని ఆయన శనివారం పేర్కొన్నారు. పదవులు శాశ్వతం కాదని, ప్రజల విశ్వాసమే అత్యంత కీలకమని బండి సంజయ్ అభిప్రాయపడ్డారు. విద్యార్థి ఉద్యమ నేత స్థాయి నుంచి కేంద్ర మంత్రిగా కీలక బాధ్యతల వరకు ధర్మేంద్ర ప్రధాన్ దశాబ్దాలుగా దేశానికి అందించిన సేవలను కొనియాడుతూ, ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో ప్రజాస్వామ్యం అంటే ప్రజల గొంతుకను వినడం, వారి అభిప్రాయాలను గౌరవించడమేనని బండి సంజయ్ వివరించారు. క్లిష్ట సమయాల్లో బాధ్యతను స్వీకరించే ధైర్యం ప్రదర్శించడమే నిజమైన నాయకత్వ లక్షణమని పేర్కొన్నారు. పరీక్షల నిర్వహణలో ఎదురైన అవకతవకలపై విద్యార్థుల ఆందోళనల నేపథ్యంలో, ప్రజాభిప్రాయానికి విలువనిస్తూ ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం ఆయన నైతిక విలువలకు నిదర్శనమని కొనియాడారు. నీట్-యూజీ సహా పలు పరీక్షల్లో ప్రశ్నాపత్రాల లీకేజీ ఆరోపణలపై కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ)తో పాటు విద్యార్థులు దేశవ్యాప్తంగా నిరసనలు వ్యక్తం చేస్తున్న విషయం విదితమే. ఈ పరిణామాల మధ్యే ధర్మేంద్ర ప్రధాన్ శనివారం తన రాజీనామా లేఖను సమర్పించారు. కాగా, ఇది ప్రజాస్వామ్య పోరాట ఫలితమని, యువత ఉద్యమానికి లభించిన విజయమని ప్రతిపక్ష నేతలు అభివర్ణిస్తున్నారు.

హైడ్రా కమిషనర్‌పై హైకోర్టు తీవ్ర ఆగ్రహం.. క్షమాపణ చెప్పాల్సిందేనని ఆదేశం

హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ వ్యవహారశైలిపై తెలంగాణ హైకోర్టు మరోసారి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఒకే వివాదంపై మూడుసార్లు కోర్టు ధిక్కరణ పిటిషన్లు దాఖలైనప్పటికీ, ఆయన వైఖరిలో మార్పు రాకపోవడాన్ని ఉన్నత న్యాయస్థానం తీవ్రంగా మందలించింది. కనీసం క్షమాపణ కూడా కోరకుండా ఆయన దాఖలు చేసిన అఫిడవిట్ అహంకారపూరిత ధోరణికి నిదర్శనమని జస్టిస్ జూకంటి అనిల్ కుమార్ వ్యాఖ్యానించారు. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా లోతుకుంట పరిధిలోని 40 ఎకరాల భూమిలో జులై 17న హైడ్రా అధికారులు చేపట్టిన కూల్చివేతలపై శాంతా శ్రీరామ్ కన్‌స్ట్రక్షన్స్ సంస్థ కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై శుక్రవారం విచారణ చేపట్టిన న్యాయస్థానం ఘాటు వ్యాఖ్యలు చేసింది. కమిషనర్ వెంటనే క్షమాపణ చెప్పాలని, వివాదాస్పద భూమి విషయంలో మళ్లీ జోక్యం చేసుకోబోమని స్పష్టమైన హామీ ఇవ్వాలని ఆదేశించింది. ఇలాంటి అధికారుల విషయంలో కఠినంగా వ్యవహరించకపోతే, చట్టం ముందు అందరూ సమానమే అనే ప్రాథమిక సూత్రం దెబ్బతింటుందని కోర్టు పేర్కొంది. కేసులో ప్రతివాది కాకపోయినప్పటికీ, సదరు అధికారి తనకు సర్వాధికారాలు ఉన్నట్లుగా వ్యవహరిస్తున్నారని, హైకోర్టు చరిత్రలోనే ఇటువంటి ప్రవర్తన చూడలేదని న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. అడ్వొకేట్ జనరల్ అభ్యర్థన మేరకు ప్రస్తుతం సంయమనం పాటిస్తున్నామని, లేనిపక్షంలో కస్టడీకి ఆదేశించేవారమని హెచ్చరించారు. కేవలం ఒక జీవో (+ూ) ద్వారా ఏర్పాటైన హైడ్రాకు ఇన్ని అధికారాలు ఎక్కడివని, ఎంపిక చేసిన స్థలాలనే ఎందుకు లక్ష్యంగా చేసుకుంటున్నారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

సంపాదకీయం

ఆందోళనల మాటున అరాచకమా?

ఎప్పుడు పార్లమెంట్ సమావేశాలు ప్రారంభమవుతున్నా దేశ రాజధాని ఢిల్లీ వేడెక్కడం రివాజుగా మారింది. భారత్‌ను నియంత్రించడమే లక్ష్యంగా ఉన్న అమెరికా, బ్రిటన్ వంటి దేశాల పత్రికలలో వచ్చిన వార్తల ఆధారంగానో, ఇక్కడ జరిగిన ఒక ఘటననో చూపించి చట్టసభలను అదేపనిగా అడ్డుకోవడం కొన్ని రాజకీయ పక్షాలకు దశాబ్దకాలంగా అలవాటుగా మారింది. ఇందులో ప్రధానపాత్ర దేశాన్ని నాలుగు దశాబ్దాలు పాలించి, ఇప్పుడు అధికారం లేక తల్లడిల్లిపోతున్న కాంగ్రెస్ పార్టీదే. అవినీతికి, అధికార దుర్వినియోగానికి వ్యతిరేకంగా 2013లో అన్నా హజారే నిరశన వ్రతం చేపడితే, రాహుల్‌గాంధీ దృష్టిలో నాడు అది దేశానికి అరిష్టం. కానీ, ఆయన ఇప్పుడు సోనమ్ వాంగ్‌చుంగ్ నిరశనకు పరోక్షంగా మద్దతు ఇచ్చారు, పార్లమెంట్ ముట్టడికి వచ్చిన కాక్రోచ్ పార్టీ కార్యకర్తలకు వత్తాసు పలికారు. అంతేకాదు, ఏకంగా ప్రధానమంత్రి నివాసం ఎదుట, ఎలాంటి సమాచారం లేకుండా తానే స్వయంగా ధర్నాకు దిగారు. చైనాతో జరిగిన యుద్ధంలో భారత్ ఓడినా ప్రధాని పదవికి రాజీనామా చేయని వ్యక్తి కుటుంబం నుంచి వచ్చిన రాహుల్‌గాంధీ, ఆ చెట్టు పేరుతోనే మనుగడ సాగిస్తున్న ఈ నేత, ఇప్పుడు నీట్ నిర్వహణలో జరిగిన ఒక తప్పిదాన్ని చూపి, ప్రధాని రాజీనామా చేయాలని ధర్నాకు దిగడం ఎంత అసంబద్ధమో కదా! నీట్ ప్రశ్నపత్రం బహిర్గతమయినందుకు కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని 'విద్యార్థులు' పేరుతో ఈ ఉద్యమం ప్రారంభమయింది. ఏదైనా ప్రశ్నపత్రం బహిర్గతం కావడం ఒక తరం మీద దుష్ప్రభావాన్ని చూపేదే. అది అవ్యవస్థకు నిదర్శనం కూడా. కానీ కేవలం నీట్ ప్రశ్నపత్రం బహిర్గతమయినందుకు ప్రారంభమైన ఈ నిరసనలో, అది కూడా జెన్--జీ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ అలజడిలో నిజాయితీ ఎంత? అహింసాయుతంగా పోరాటం చేస్తామని అది చెబుతోంది కానీ, జూలై 20న 'వేలాదిమంది' జరిపిన పార్లమెంట్ ముట్టడి ప్రయత్నంలో కనిపించినది అహింసా పంథాయేనా? సోనమ్ వాంగ్‌చుక్ ఆమరణ దీక్ష శిబిరంలో కశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని ఇచ్చే ఆర్టికల్ 370 పునరుద్ధరణ ప్రస్తావన ఎందుకు? దీనికీ నీట్ ప్రశ్నపత్రం లీక్‌కీ సంబంధం ఏమిటి? ప్రశ్నపత్రం బహిర్గతం కావడానికి, సీతారాములకు ముడిపెట్టి ఒక స్టాండప్ కమేడియన్ తన పైత్యాన్ని ప్రదర్శించడం ఎందుకు? ఇస్లాంను కీర్తించే గజల్స్ మారుమోగడం ఎందుకు? భరతమాత భావనను కించపరచడం ఎందుకు? శ్రీలంక, బంగ్లాదేశ్, నేపాల్‌లో జెన్--జీ ఉద్యమం వలెనే భారత్‌లోనూ యువతరం తిరగబడుతోంది అంటూ పార్లమెంట్ వేదికగా కూడా బీజేపీ ప్రభుత్వానికి బెదిరింపులు వినిపించాయి. జూలై 20 నాటి పార్లమెంట్ ముట్టడి వేళ కూడా కొందరు వీరావేశంగా టీవీ చానెళ్ల ముందు అలాగే గర్జించారు. ఇంతకీ ఆ మూడు దేశాలలో జెన్--జీ ఉద్యమం తరువాత పరిస్థితి ఏమిటి? వాంగ్‌చుక్ జంతర్ మంతర్ దగ్గర ఆమరణ దీక్షకు కూర్చున్నప్పుడే నేపాల్‌లో సమాంతరంగా జరిగిన పరిణామాలు అభిజిత్ దీప్కే, అనుచర జెన్--జీలకు తెలియనట్టుంది. జెన్--జీ హింసాయుత అలజడితో ఇటీవలే నేపాల్ ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేసిన బాలెన్‌షాను ఇప్పుడు అదే జెన్--జీ రాజీనామా చేయాలంటూ రోడ్డెక్కింది. ఇక్కడ నీట్ ప్రశ్నపత్రం లీకేజీ పేరుతో దేశాన్ని అస్థిరం చేయాలన్న అసంబద్ధ వైఖరిని మరిపిస్తూనే, రాంగ్ పార్కింగ్‌లో మోటార్ బైక్‌ను ఉంచిన గణేశ్ అనే నేపాలీ యువకుడు, ట్రాఫిక్ పోలీసులతో గొడవపడి పెట్రోలు పోసుకుని ఆత్మాహుతికి పాల్పడటంతో దీనికి బాధ్యత వహిస్తూ బాలెన్ రాజీనామా చేయాలని జెన్--జీ రోడ్డెక్కింది. అంతేనా! ప్రభుత్వ స్థలాలలోని అక్రమ కట్టడాలను కూల్చినందుకు కూడా బాలెన్‌మీద జెన్--జీ కన్నెర్ర జేసింది. బంగ్లాదేశ్‌లో హసీనాను తరిమేసి, యూసుఫ్‌ను దేశాధినేతను చేసింది జెన్--జీ. కానీ, ఆయన మీద కూడా అనతికాలంలోనే అసంతృప్తి రేగింది. కాంగ్రెస్, దాని వెంట ఉన్న విపక్షాలు పూర్తిగా అరాచకాన్నే కోరుకుంటున్నాయి. జూలై 21న ప్రధాని అధికార నివాసాన్ని ముట్టడించడం ముమ్మాటికీ అరాచక సృష్టికే. 2022లో శ్రీలంకలో రాజపక్స అధికార భవనాన్ని ఆక్రమించడం, 2025లో నేపాల్‌లో ప్రధాని కేపీ శర్మ ఓలి నివాసాన్ని ముట్టడించడం గుర్తుకు రావడం లేదా? 'నేపాల్ పరిస్థితులు వస్తాయనీ, తెస్తామనీ' గొంతు చించుకునే నాయకుల, పార్టీల ఉద్దేశం అక్కడిలాగే మన పార్లమెంట్ భవంతికి నిప్పు పెట్టడమేనా? అంతేకాదు, ఢిల్లీ తాజా పరిణామాలు కొందరు రైతులకు తమ డిమాండ్లను గుర్తుకు తెచ్చాయి కూడా. దేశంలో రాజకీయ నిరుద్యోగులకూ, కొన్ని చట్టాలు రావడం ఇష్టంలేని వారికీ విద్యార్థుల జీవితాలే గుర్తుకు వస్తాయి. కాబట్టి జెన్--జీలో కనిపించే అవలక్షణాలను ఇకనైనా బేరీజు వేసుకోవాలి. ఇది అరాచకాన్ని నమ్ముకుంది. అలజడి చేయడానికి తీసుకున్న విషయం ఒకటైతే, అంతర్గతంగా ఉండే ఆలోచన వేరొకటి. ప్రజాస్వామ్యాన్ని ఉపయోగించుకుని ప్రజాస్వామ్యాన్నే తుదముట్టించే గొడ్డలి పిడి తరహా లక్షణం వీరి సొంతం. త్రివర్ణ పతాకం పట్టుకుని మరీ దేశ సార్వభౌమాధికారం పట్ల అవిధేయతను ప్రదర్శిస్తున్నారు. రాజ్యాంగ ప్రతులను, డాక్టర్ అంబేడ్కర్ చిత్రాలను పట్టుకుని విధ్వంసానికి పాల్పడుతున్నారు. ఈ అంశాలను యువత గుర్తించాలి. ప్రజాస్వామ్య పద్ధతులలో వ్యవస్థను మెరుగుపరచడానికి ఆలోచించాలి. అరాచకాన్ని తెచ్చుకుంటే అభివృద్ధిని అర్ధ శతాబ్దం వెనక్కి నెట్టడమే.

భయం బద్ధలైన రోజు..



జూలై 20-- భారత ప్రజాస్వామ్య చరిత్రలో గుర్తుండిపోయే రోజు. ఎందుకని? రాజనీతిశాస్త్ర విదుషీమణి వన్యా వైదేహి భార్గవ్ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పోస్ట్ చేసిన వ్యాఖ్యలే ఆ ప్రశ్నకు సమాధానం: 'ఎంతోకాలంగా అణచివేతకు గురవుతోన్న ప్రజాస్వామిక చైతన్యం తిరిగి కొత్త మొలకలా పునరుత్థానమవడాన్ని ఈ రోజు చూశాను-- ఆ సజీవ స్ఫూర్తి నన్ను నిలువునా ఆవహించిన అనుభూతి చెందాను. అవ్యక్తానుభూతి అది'. సోమవారం (జూలై 20) మంగళవారం (జూలై 21)లోకి క్రమిస్తున్న తొలి ఘడియల్లో వైదేహి వ్యాఖ్యలను నేను చదివాను. క్రితం రోజు ఢిల్లీ వీధుల్లో కనిపించిన దృశ్యాలు మనసులో మరోసారి కదలాడుతుండగా, విన్న మాటలు జ్ఞాపకాలుగా ప్రవహిస్తుండగా ఆ కన్నంత విన్నంతలో స్ఫూర్తిదాయక నూతన వెలుగులను దర్శించాను. మనం నియంతృత్వ పోకడల్లో పోటీలు పడే పరిస్థితి నుంచి ఎన్నికల ద్వారా గెలిచి సర్వం సహాధికారం చెలాయించే స్థితిలోకి జారిపోతున్న సందర్భంలో ఉన్నామనేది నా వాదన. ప్రతిపక్షం ఈ వాస్తవాన్ని గుర్తించి ఎన్నికల రాజకీయాల నుంచి ప్రతిఘటన రాజకీయాలకు మారాలని, మారితీరాలని నేను సునిశ్చితంగా విశ్వసిస్తున్నాను. జంతర్ మంతర్ వద్ద యువ భారతీయుల నిరసన. ప్రతిఘటన రాజకీయాలకు ఒక నిర్దుష్ట నిదర్శనం. ఈ నా అభిప్రాయాన్ని ఎనిమిది కారణాలతో విశదీకరిస్తాను. ఒకటి-- అంకెలు: జంతర్ మంతర్ నిరసన ర్యాలీలో ఎంతమంది పాల్గొన్నారనే విషయమై కచ్చితమైన, సబబైన అంచనా లేదు. 15 నుంచి 20 వేల మంది రావచ్చని నిర్వాహకులు భావించారు. ఆ ప్రకారం ఏర్పాట్లు చేశారు. అయితే నిరసన ప్రదర్శనలో పాల్గొన్న వారి సంఖ్య ఆ అంచనాకు మించి చాలా చాలా రెట్లు అధికంగా ఉన్నదనేది సందేహాతీతమైన వాస్తవం. లక్ష మందికి పైగా ఆ నిరసనలో పాల్గొని ఉంటారని డ్రోన్ కెమెరాలు తీసిన ఛాయాచిత్రాలు స్పష్టంగా సూచిస్తున్నాయి. తొలుత ఒక మార్చ్‌గా అనుకున్నది తరువాత నిరసన ప్రదర్శనగా పరిణమించింది. అంతేనా? ఎక్కడెక్కడి జనాలు వెల్లువెత్తి జనసంద్రంగా మారిన నిరసన అది. పార్లమెంటుకు వెళ్లే ప్రతి వీధీ, జనపథ్‌లోని ప్రతి బాటా మధ్యాహ్నానికి నిరసనకారులతో నిండిపోయింది. సందేహం లేదు, భారతదేశ 'ఆక్యుపై' ఉద్యమ సందర్భమిది. రెండు-- సహజసిద్ధమైన సమీకరణ: నిరసనకారుల సంఖ్య కంటే వారి సమీకరణ తీరు ఈ నిరసన ప్రదర్శనకు విశిష్టతను సంతరింపజేసింది. అవును, అది సహజసిద్ధమైన సమీకరణ. మన దేశంలో రాజకీయ పార్టీల ర్యాలీలకు డబ్బులు, ఇతర ప్రలోభాలతో జనాన్ని సమీకరించడం పరిపాటి. అయితే ఈ నిరసన ప్రదర్శన అలా జరగలేదు. జంతర్ మంతర్‌కు చేరిన వారందరూ తమకు తాముగా వచ్చినవారే. ప్రతి ఒక్కరూ సామాజిక మాధ్యమాలలో విజ్ఞప్తులకు ప్రతిస్పందించి స్వచ్ఛందంగా వచ్చినవారే. ఎవరి ప్రయాణ ఏర్పాట్లు వారే చేసుకున్నారు. సుదూర ప్రాంతాల నుంచి నడిచి వచ్చినవారు చాలామంది ఉన్నారు. మూడు-- నిరసనకారుల్లో కొట్టొచ్చినట్టు కనిపించిన వైవిధ్యం: 'పూర్తిగా అసంగత వైవిధ్యం' అని నా స్నేహితుడు ఒకరు అభిప్రాయపడ్డారు. జంతర్ మంతర్ నిరసన ప్రదర్శనకు అరుణాచల్ ప్రదేశ్ నుంచి వచ్చిన ఒక వ్యక్తిని నేను కలుసుకున్నాను. అలాగే హిమాచల్ ప్రదేశ్‌లోని ధర్మశాల నుంచి వచ్చిన వయోజనుల బృందం ఒకటి నాకు తటస్థించింది. స్పానిష్ భాషా సాహిత్యాల విద్యార్థి ఒకరు వీల్‌చైర్‌లో వచ్చారు. డెహ్రాడూన్ నుంచి వచ్చిన బాలికల బృందం నన్ను అబ్బురపరిచింది. ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, బిహార్ రాష్ట్రాలలోని అన్ని ప్రాంతాల నుంచి డజన్ల సంఖ్యలో బాల బాలికలు, యువతీ యువకులు వచ్చారు. సంపన్న కుటుంబాల పిల్లలకు మాత్రమే అందుబాటులో ఉండే ప్రైవేట్ విశ్వవిద్యాలయాల విద్యార్థినీ విద్యార్థులు ఎంతోమంది వచ్చారు. మామూలు కళాశాలలకు చెందినవారు సైతం ఎంతోమంది వచ్చారు. సరే, ప్రతిష్ఠాత్మక సివిల్ సర్వీస్‌లకు ఎంపికయ్యేందుకు ఆరాటపడే ముఖర్జీనగర్ 'ఆకాంక్షాపరులు' సైతం చాలా పెద్ద సంఖ్యలో వచ్చినట్టు నేను గమనించాను. చెప్పితీరాల్సిన విషయమేమిటంటే ఈ ఆహూతులు అందరిలోను మహిళల శాతం అత్యధికంగా ఉండడం. ఈ నిరసన ప్రదర్శనలో పాల్గొన్నవారిలో అత్యధికులు ఇటువంటి నిరసనలలో తొలిసారి పాల్గొన్నవారే కావడం మరో అవిస్మరణీయమైన వాస్తవం. అన్నట్టు, వారి కుటుంబాలు చాలావరకు భారతీయ జనతా పార్టీ మద్దతుదారులేనని నేను కచ్చితంగా చెప్పగలను. అలాగే నిన్నటిదాకా ఈ కొత్త యువ నిరసనకారులు కూడా. ఇది కొట్టివేయలేని వాస్తవం. ప్రస్తుత దేశ పాలకులను తప్పక కలవరపరిచే నిజమిది. నాల్గవది-- నిరసనకారుల ప్రేరణ: ప్రశ్నపత్రాల లీక్‌కు రగిలిపోయి మాత్రమే ఈ యువ భారతీయులు జంతర్ మంతర్ వద్ద ధర్నాకు రాలేదు. పెచ్చరిల్లుతోన్న నిరుద్యోగం, అవినీతిమయమైన అధికార వ్యవస్థలు, రాజకీయ పార్టీల కపటాలు వారిని ఈ నిరసనలో పాల్గొనేలా ప్రోద్బలించాయి. నీట్ పరీక్ష రద్దు, సీబీఎస్ఈ కుంభకోణం మూలంగా ఎంతోమంది విద్యార్థినీ విద్యార్థులు హతాశులయ్యారు. వారు మాత్రమేనా? ఆ యువత తల్లిదండ్రుల ఆవేదనను ఎలా విస్మరించగలం? మరీ ముఖ్యంగా ఆత్మహత్య చేసుకున్న విద్యార్థినీ విద్యార్థుల జననీ జనకులు, తోబుట్టువుల బాధను ఉపేక్షించగలమా? విద్యాభ్యాసాన్ని పూర్తిచేసుకుని ఉద్యోగాలను వెతుక్కుంటున్నవారు, నియామకాలలో అవకతవకలకు బాధితులైనవారు ఎందరో ఆ నిరసనకారుల్లో ఉన్నారు. దేశ పాలనావ్యవస్థల్లో అవినీతి అక్రమాలకు సంభావ్య బాధితులే ఆ నిరసనకారులు. విద్యామంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన విధ్యుక్త ధర్మాన్ని సక్రమంగా నిర్వహించకపోవడాన్ని వారు తీవ్రంగా గర్హించారు. అంతకంటే ముఖ్యంగా ప్రభుత్వాలు తమకు నాణ్యమైన విద్యనందించలేదని, ఉద్యోగాలు కల్పించడాన్ని పూర్తిగా అలక్ష్యం చేస్తున్నారని ఆగ్రహించిన యువతీ యువకుల సమూహమది. 1974లో బిహార్‌లో లోక్ నాయక్ జేపీ ఉద్యమం తరువాత విద్యా ఉద్యోగాలను జాతీయ అజెండాలో ప్రధానాంశాలుగా చేసిన ప్రప్రథమ యువజన ఉద్యమమిది. అయిదు-- విశాల ప్రతిఘటనా స్ఫూర్తి: నిరసనకారులకు నిజమైన కథా నాయకుడు సోనమ్ వాంగ్‌చుక్. ఆయన్ని వారు అమితంగా గౌరవిస్తున్నారు. ఆరాధన స్థాయిలో ఆ గౌరవమున్నది. అయితే ఆ వీరారాధన పదిహేను సంవత్సరాల క్రితం అన్నా హజారే ఉద్యమంలో మాదిరిగా పెద్దపెట్టున లేదు. చిత్తశుద్ధి ఉన్న మౌన ఆరాధన ఇది. కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ), దాని నాయకత్వాన్ని విమర్శించేందుకు సైతం ఈ యువ నిరసనకారులు వెనుకాడలేదు. ఆరు-- ప్రధాన స్రవంతి మీడియాపై అసంతృప్తి: 'విధేయ (గోదీ) మీడియా, వెనక్కి వెళ్లిపో' అని నిరసనకారులు పలుమార్లు నినదించారు. ప్రధాన స్రవంతి మీడియా కథనాల పట్ల యువత అసంతృప్తికి ఇదొక నిదర్శనం. గత నెల రోజులుగా జంతర్ మంతర్ వద్ద ధర్నాను దేశ రాజధానిలోని టీవీ చానెల్స్, వివిధ పత్రికలు సరిగ్గా పట్టించుకోనే లేదు. పైగా పరిహసించాయి. అవాంఛనీయమైనవిగా చిత్రించాయి. అయితే ప్రభుత్వ మద్దతుదారుల కథనాలు పూర్తిగా వమ్మయ్యాయి. పాలకుల అంచనాలు తలకిందులయ్యాయి. ఏడు-- బీటలువారిన భయ సంకోచాలు: రాజ్యవ్యవస్థ పట్ల యువ భారతీయులలో భయ విహ్వలత తొలగిపోయిందని జూలై 20 నిరూపించింది. 2011లో రామ్‌లీలా మైదానంలో అవినీతి నిర్మూలనా ఉద్యమ సందర్భంలో ఉద్యమకారులపై నిఘా లేదు; అంతకంటే ముఖ్యంగా వారి వివరాలు పోలీసు రికార్డుల్లో నమోదు చేయడమనేది జరగలేదు. అయితే ఇప్పుడు మారిన పరిస్థితుల్లో తాము అటువంటి సమస్యలకు లోనవచ్చనే వాస్తవం నేటి యువతకు బాగా తెలుసు. ఆ కారణంగానే వారిలో చాలామంది మొదటి రెండు వారాల పాటు జంతర్ మంతర్ ధర్నాకు రాలేదు. అయితే సోమవారం నాడు వారిలో ఆ భయ సంకోచాలు అన్నీ తొలగిపోయాయి. నిరసనకు అనేకానేకమంది వస్తారని వారు ముందుగానే అర్థం చేసుకున్నారు. వారిలో భవిష్యత్తు పట్ల నెలకొన్న నైరాశ్యమే ఒక విధంగా వారిని తెగించేలా చేసిందేమో? ఒక అస్ఫుటమైన ఆశాభావం కూడా నిరసనలో పాల్గొనేందుకు వారిని ప్రేరేపించి ఉంటుంది. ఝుంఝుంలా వచ్చారు. తమ అభిప్రాయాలను వ్యక్తీకరించడానికి వారేమాత్రం సంకోచించలేదు. తమను ఫొటో తీయడానికి ప్రయత్నించిన వారికి పూర్తిగా సహకరించారు. లాఠీచార్జ్‌కు భయపడలేదు. బాష్పవాయువు నెదుర్కొన్నారు. ఎనిమిది-- సామాజిక న్యాయ రాజకీయాలు: చాలామంది గుర్తించని ఒక అంశం ఈ నిరసన ఉద్యమంలో ఉన్నది. ఈ నిరసన పోరు సామాజిక న్యాయ రాజకీయాలలో ఒక కొత్త అధ్యాయాన్ని ప్రారంభించింది. ఒక దళితుడు అభిజీత్ దీప్కే నాయకత్వంలో, ఒక ఆదివాసీ సోనమ్ వాంగ్‌చుక్ స్ఫూర్తితో ఈ నిరసన ఉద్యమం ప్రజ్వరిల్లింది. ఎస్సీ, ఎస్టీ సమస్యలకు పరిమితమైన ఉద్యమంకాదిది. దేశ పాలనా వ్యవహారాలలో భాగస్వామ్యాన్ని డిమాండ్ చేయడానికి బదులుగా బహుజన్ రాజకీయాలే ఇప్పుడు జాతిని నిర్వచిస్తున్నాయి, నడిపిస్తున్నాయి. ఇప్పటికి చాలా నెలలుగా 'మన భారతదేశం భవిష్యత్తు ఏమిటి?' అని ఎవరైనా నన్ను ప్రశ్నిస్తే నేను ఇలా చెబుతూ వస్తున్నాను: 'ప్రజలు నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పోరాడడానికి ముందుకు వస్తారా లేదా అనేది అసలు సమస్య కాదు. ప్రజలు రోడ్డు మీదకు వచ్చి పోరాడుతున్నప్పుడు మనం వెనకడుగువేసి చూస్తుండిపోవటం సరికాదు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడానికి ప్రతిఒక్కరూ సరైన సమయంలో ముందుండాలి'. ఈ కర్తవ్య పాలనలో అసంఖ్యాకులు ఎలా పాల్గొన్నారో సోమవారం నాడు నేను చూశాను. నిరంకుశ పాలనా పద్ధతులకు వ్యతిరేకంగా ప్రజలు లేచి నిలబడ్డారు, నేనూ నిలబడ్డాను!

జూలై 25, 2026 (శనివారం), కూకట్‌పల్లి నియోజకవర్గం, వసంతనగర్ డివిజన్, గోపాలనగర్, రోడ్ నెం. 16 పార్క్ వద్ద

(జూలై - 25- హంస కలం వార్త)

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి "వనమహోత్సవం" పిలుపు మేరకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని ఇచ్చిన పిలుపును ముందుకు తీసుకెళ్తూ, కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, టీపీసీసీ ఉపాధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ ఆదేశాల మేరకు, హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్ఎండిఏ) అర్బన్ ఫారెస్ట్రీ వారి సౌజన్యంతో, మందలపు రోజారాణి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా వనమహోత్సవం కార్యక్రమం నిర్వహించబడింది. అందులో భాగంగా మొక్కల పంపిణీ కార్యక్రమం మరియు మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ, "ఒక్కో మనిషి ఒక్కో మొక్క నాటితేనే భావితరాలకు స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన జీవన వాతావరణం అందించగలం. మొక్కలను నాటడం మాత్రమే కాకుండా వాటిని సంరక్షించడం కూడా ప్రతి పౌరుడి బాధ్యత" అని పేర్కొన్నారు. చిన్నారులు, యువత, మహిళలు, పెద్దలు అందరూ పర్యావరణ పరిరక్షణను తమ సామాజిక బాధ్యతగా స్వీకరించి ప్రతి సంవత్సరం మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బండి రమేష్ హాజరై మొక్కలు నాటి ప్రజలకు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్ఎండిఏ) అర్బన్ ఫారెస్ట్రీ డైరెక్టర్ రోహిత్, ఐఎఫ్ఎస్సి, అసిస్టెంట్ డైరెక్టర్ (హార్టికల్చర్) ధోనిపూడి చక్రపాణి , ఫారెస్ట్ రేంజర్ ఆఫీసర్ ప్రణీత్ కౌర్ పాల్గొన్నారు. అదేవిధంగా కేపీహెచ్‌బీ వసంతనగర్ డివిజన్ అధ్యక్షులు కిలారి బాబు , కేపీహెచ్‌బీ అధ్యక్షులు అరవింద్ , కేపీహెచ్‌బీ మాజీ అధ్యక్షులు శ్రీ తమ్మినేని ప్రవీణ్ , సీనియర్ నాయకులు రంగమోహన్ , గాదే శివ చౌదరి , గోపాలనగర్ రామకృష్ణ , కొల్లి శివచరణ్ , కొల్లి సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తూ, పార్కుల అభివృద్ధి, పచ్చదనం పెంపు, పర్యావరణ పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేస్తున్న మందలపు రోజారాణి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీ మందలపు సాయిబాబు చౌదరి మాట్లాడుతూ, ప్రతి ఇంటి వద్ద కనీసం ఐదు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాజా నవీన్, రత్నాకర్ బాబు, కామినేని వాసు, భీమేష్ చౌదరి, సుబ్రహ్మణ్యం, రాము, బాలాజీ, సమీర్, సందీప్, చిలిపురి, చిలుకూరి గోవిందరాజు, తదితరులతో

పాటు కేపీహెచ్‌బీ వసంతనగర్ డివిజన్, గోపాలనగర్ కాలనీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుమారు 4,000 మొక్కలను ప్రజలకు ఉచితంగా పంపిణీ చేశారు. మామిడి, జామ, ఉసిరి, మునగ వంటి ఫలవృక్షాలతో పాటు నాలుగు రకాల ఔషధ మొక్కలు (మెడిసినల్ ప్లాంట్స్), నాలుగు రకాల పుష్ప మొక్కలను పంపిణీ చేశారు. ఈ మొక్కలను ప్రతి ఇంటిలో నాటి సంరక్షించాలని నాయకులు ప్రజలకు పిలుపునిచ్చారు. "వృక్షో రక్షతి రక్షితః" అనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తూ, నేడు నాటిన ప్రతి మొక్కను సంరక్షించడం ద్వారా భావితరాలకు స్వచ్ఛమైన, హరిత తెలంగాణను అందించవచ్చని నాయకులు పేర్కొన్నారు.

ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని

(జూలై - 25- హంస కలంవార్త)

దత్తాత్రయ కాలనీ మరియు పి.జే.ఆర్ నగర్ కాలనీలో నిర్వహించిన SIR కార్యక్రమాన్ని ఉమ్మడి ఆల్విన్ కాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ స్థానిక నాయకులతో కలిసి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ చేపట్టిన SIR కార్యక్రమంలో ప్రతి అర్హత కలిగిన ఓటరు తప్పనిసరిగా బిఎల్ఓలు అందజేసే ఎమ్యూనరేషన్ ఫారంలో వారి పూర్తి వివరాలు సక్రమంగా నమోదు చేసుకోవాలని కోరారు. ఓటు హక్కును పరిరక్షించుకోవటం మన భాద్యత అని తెలిపారు. కొత్తగా 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న అర్హులు కుడా తమ పేర్లు నమోదు చేసుకోవాలని తెలియజేసారు. ఇది మీ ఓటు హక్కును తీసివేయడానికి కాదు, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు సరైన వివరాలతో ఓటరు జాబితాలో ఉండేలా చేయడమే దీని ఉద్దేశ్యం అని అన్నారు. డివిజన్ లోని ప్రజలందరూ తమ అమూల్యమైన సమయాన్ని కేటాయించి అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడంతో పాటు, 'SIR' కార్యక్రమం ద్వారా అందుబాటులో ఉన్న సేవలు మరియు అవకాశాలను సద్వినియోగ పరుచుకోవటం చాలా సంతోషకరంగా ఉందని అన్నారు. డివిజన్ ప్రజలు అందరికి ప్రత్యేకంగా యువతకు తెలియజేయటం ఏమనగా, తమ పేరు ఓటరు జాబితాలో ఉందో లేదో తప్పనిసరిగా పరిశీలించండి, పేరు లేకపోతే వెంటనే నమోదు చేసుకోండి, వివరాల్లో ఏవైనా మార్పులు ఉంటే సవరించుకోండి,అలాగే మీ కుటుంబసభ్యులు, బంధువులు, ఇరుగు పొరుగువారు అందరూ ఈ ప్రక్రియలో భాగస్వాములు అయ్యేలా చైతన్యం కల్పించండి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో

పాండుగౌడ్, జగదీష్, పోశెట్టిగౌడ్, సౌందర్య, చారి, జ.నా ముస్తఫా, దీూా లు తదితరులు పాల్గొన్నారు.

రూ.15,000 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి

-కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడొద్దు: చల్ల రామకృష్ణ రెడ్డి

- విద్యార్థుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తూ, సంబంధిత కలెక్టర్లకు వినతిపత్రాలు సమర్పించడం జరుగుతుంది.

(జూలై - 25- హంస కలంవార్త)

తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న రూ.15,000 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను, మెస్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా యువ మోర్చా (బీజేవైఎం) ఆధ్వర్యంలో జవహర్‌లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ హైదరాబాద్ (జె ఎన్ టి యు హెచ్) ప్రధాన గేటు వద్ద పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బి.జె.వై.యం తెలంగాణ రాష్ట్ర మానిటరింగ్ కన్వీనర్ చల్ల రామకృష్ణ రెడ్డి మాట్లాడుతూ, ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ విద్యార్థులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది విద్యార్థులు ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిల కోసం ఎదురు చూస్తున్నా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

జూలై 26 నుంచి ఆగస్టు 5 వరకు కళాశాలల స్థాయిలో గేట్ మీటింగ్‌లు నిర్వహించి, విద్యార్థులకు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన వాగ్దానాలు, నెరవేర్చని హామీలపై అవగాహన కల్పించడం. ఆగస్టు 7 నుంచి 12 వరకు జిల్లా కేంద్రాల్లో 5,000 మంది విద్యార్థులతో భారీ ర్యాలీలు నిర్వహించి, జిల్లా కేంద్రాల్లో మాస్ బైక్ షోలు నిర్వహించడం జరుగుతుంది ఆగస్టు 17, 18 తేదీల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎంపీటీసీలు, కార్పొరేటర్లు, కౌన్సిలర్ల ఇళ్ల ముట్టడి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు ఫీజు బకాయిల కారణంగా నిలిచిపోయిన సర్టిఫికెట్లు వెంటనే విడుదల చేసి, 40లక్షల విద్యార్థుల చదువులు, ఉద్యోగ అవకాశాలు దెబ్బతినకుండా తగిన చర్యలు తిసుకోవాలన్నారు. అదేవిధంగా, పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌ల పెంపు, హాస్టల్ మెస్ ఛార్జీల పెంపు, పెండింగ్ స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదల, విద్యార్థుల సంక్షేమానికి ఇచ్చిన

హామీలన్నింటినీ వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యార్థుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి కొనసాగిస్తే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బి జె వై ఎం రాష్ట్ర నాయకులు పితాని సందీప్ గౌడ్, విశ్వవిద్యాలయ విద్యార్థులు అఖిల, స్పందన, స్ఫూర్తి, సాయిరామ్, మనీష్, నితిన్, కారుణ్య, జ్ఞానేశ్వర్, సంపత్, శ్రీను నాయుడు, వర్షిత్, తరుణ్, రామ్ తదితరులు పాల్గొన్నారు.

ఢిల్లీలో వేగంగా మారిన రాజకీయం.. హుటాహుటిన హస్తినకు మహారాష్ట్ర సీఎం?

-కేంద్ర విద్యాశాఖ మంత్రి ఆకస్మిక రాజీనామా
-కేంద్ర మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణపై ప్రచారం
-ఢిల్లీకి మహారాష్ట్ర సీఎం, డిప్యూటీ సీఎంల పయనం
-ప్రధాని మోదీ, అమిత్ షా అత్యవసర భేటీ
-జాతీయ రాజకీయాల్లో తీవ్ర ఉత్కంఠ

(జూలై - 25- హంస కలంవార్త)

కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడంతో దేశ రాజధాని ఢిల్లీ వేదికగా రాజకీయ పరిణామాలు శరవేగంగా మారుతున్నాయి. కేంద్ర మంత్రివర్గంలో భారీ మార్పులు చేర్పులకు దారితీసే సూచనలు కనిపిస్తున్నాయి. ఈ పరిణామాలు ఇతర రాష్ట్రాల రాజకీయాలపైనా తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. బీజేపీ అధిష్ఠానం రంగంలోకి దిగి తదుపరి వ్యూహాలపై దృష్టి సారించింది. ఈ క్రమంలో అధిష్ఠానం అత్యవసర పిలుపు మేరకు మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్, డిప్యూటీ సీఎం ఏక్‌నాథ్ షిండే హుటాహుటిన ఢిల్లీకి బయలుదేరి వెళ్లినట్లు జాతీయ మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి. కేంద్ర మంత్రివర్గంలో



మార్పులతో పాటు రాష్ట్ర రాజకీయ వ్యూహాలు, మిత్రపక్షాల సర్దుబాట్లపై వీరితో చర్చించనున్నట్లు తెలుస్తోంది. మరోవైపు ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా అత్యవసరంగా భేటీ అయ్యారు. ప్రధాన్ రాజీనామా, తదుపరి కార్యాచరణ, దేశంలో నెలకొన్న ప్రస్తుత పరిస్థితులపై వారు చర్చిస్తున్నట్లు సమాచారం. దీంతో దేశ రాజకీయాల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది.

కూకట్ పల్లి నియోజకవర్గం కైతాపూర్ డివిజన్లోని

(జూలై - 25- హంస కలంవార్త)

ప్రగతి నగర్ కాలనీ లో స్పీడ్ బ్రేకర్ల విషయమై సిఎంసి కూకట్ పల్లి సర్కిల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్(EE) రాజేశ్వరి ని కలిసిన స్టేట్ యూత్ కాంగ్రెస్ సెక్రటరీ జిట్టా రమ్యకృష్ణ సునీల్ యాదవ్. ప్రగతినగర్ కాలనీలో స్పీడ్ బ్రేకర్లు లేకపోవడం వలన తరచూ ప్రమాదాలు జరుగుతున్న దృష్ట్యా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ని కలిసి ప్రగతి నగర్ లో స్పీడ్ బ్రేకర్లు వేయవలసిందిగా వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ విషయంపై సానుకూలంగా స్పందించిన జుజు త్వరలో ప్రగతి నగర్ కాలనీలో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది.

ఆలయాల్లో ఘనంగా తొలి ఏకాదశి వేడుకలు!

(జూలై - 25- హంస కలంవార్త)

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రాజరాజేశ్వరుడి ఆలయంలోతొలి ఏకాదశి సందర్భంగా శనివారం భక్తులతో సందడి నెలకొంది, అర్చకులు స్వామి వారికి ప్రత్యేక పూజ లు నిర్వహించారు. ఉదయమే స్వామి వారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం పరివార దేవతలకు అర్చనలు నిర్వహించారు. విఠలేశ్వర స్వామి వారికి మహా పూజను వైభవంగా నిర్వహించారు. కాగా పెద్దపల్లి జిల్లా మంథని పట్టణ సమీపంలో గల గోదావరి నది తీరాన ఆధ్యాత్మిక శోభతో కళకళలాడింది. గోదావరి నదిలో పుణ్యస్నానాలు ఆచరించేందుకు తెల్లవారుజాము నుంచే భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. గోదావరి నదిలో పుణ్య స్థానా లు ఆచరించిన అనం తరం శ్రీ గౌతమేశ్వర ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గోదావరి నది తీరాన గల శ్రీ ఆంజనేయ స్వామి, గౌతమేశ్వర ఆలయంతో పాటు.. పట్టణంలోని ఇతర దేవాలయాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చన లు నిర్వహించి సకాలంలో వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని,తమ కుటుంబాలు సుఖసంతోషాలతో ఉండాలని భక్తులు ప్రార్థించారు. తొలి ఏకాదశి పర్వదినం సందర్భం గా గో

తొలి ఏకాదశి పర్వదినం ను పురస్కరించుకొని శంషిగూడ డివిజన్ పరిధిలోని

(జూలై - 25- హంస కలంవార్త)

శంషిగూడ లోని నక్షత్రరూప ధర్మ శాస్త్ర దేవస్థానం సముదాయం లో గల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ తొలి ఏకాదశిని "దేవశయని ఏకాదశి" అని కూడా అంటారు అని, ఆషాఢ శుక్ల ఏకాదశి నాడు మహావిష్ణువు యోగ నిద్రలోకి వెళ్తాడు. ఈ రోజు నుంచి నాలుగు నెలల పాటు "చాతుర్మాస దీక్ష" ప్రారంభమవుతుంది అని, ఉపవాసం, విష్ణు పూజల ద్వారా ఇంద్రియ నిగ్రహం, ఆరోగ్యం మరియు ఆధ్యాత్మిక ప్రశాంతత లభిస్తాయి అని, ఆ దేవుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కొరుకుతున్నాను అని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు జోగిపేట భాస్కర్, పోశెట్టిగౌడ్, జోగిపేట బాల్ రాజు తదితరులు పాల్గొన్నారు

తొలి ఏకాదశి పర్వదినంను పురస్కరించుకొని హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని నిజాంపేట్ రోడ్డు లోని సెవెన్ హిల్స్ లో గల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో జరిగిన పూజ కార్యక్రమంలో

(జూలై - 25- హంస కలంవార్త)

తాజా మాజీ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు తో కలసి పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన చ ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ . ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ తొలి ఏకాదశిని "దేవశయని ఏకాదశి" అని కూడా అంటారు అని, ఆషాఢ శుక్ల ఏకాదశి నాడు శ్రీ మహావిష్ణువు యోగ నిద్రలోకి వెళ్తాడు. ఈ రోజు నుంచి నాలుగు నెలల పాటు "చాతుర్మాస దీక్ష" ప్రారంభమవుతుంది అని, ఉపవాసం, విష్ణు పూజల ద్వారా ఇంద్రియ నిగ్రహం, ఆరోగ్యం మరియు ఆధ్యాత్మిక ప్రశాంతత లభిస్తాయి అని, ఆ దేవుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కొరుకుతున్నాను అని గాంధీ తెలియచేశారు.

ఇది ప్రజాస్వామ్య విజయం: కేంద్ర మంత్రి రాజీనామాపై సోనమ్ వాంగ్‌చుక్

-వీధుల నుంచి పోరాడి సాధించుకున్న ఫలితమన్న వాంగ్‌చుక్
-భయం వీడి గళమెత్తిన పౌరులకు, దేశ యువతకు అభినందనలు
-బాధ్యతాయుత పాలన దాటి విద్యారంగ సంస్కరణల వైపు సాగాలని పిలుపు

(జూలై - 25- హంస కలంవార్త)

కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా 'ప్రజాస్వామ్య విజయం'గా సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ అభివర్ణించారు. వీధుల నుంచి పోరాడి సాధించుకున్న ప్రత్యక్ష ప్రజాస్వామ్యానికి ఇది నిదర్శనమని చెప్పారు. శనివారం ప్రధాన్ తన పదవికి రాజీనామా చేసినట్లు ప్రకటించిన వెంటనే వాంగ్‌చుక్ 'ఎక్స్' వేదికగా ఈ సంచలన వ్యాఖ్యలు చేశారు. శాంతి, ఓపిక, పట్టుదలకు దక్కిన ప్రతిఫలమిదని వాంగ్‌చుక్ ఆనందం వ్యక్తం చేశారు. "దేశంలోని ప్రతీ మూల నుంచి భయాన్ని వీడి, గళమెత్తిన పౌరులకు, జెన్-జీ యువతకు, సీజేపీకి నా అభినందనలు. బాధ్యతాయుత పాలన డిమాండ్ నుంచి మొదలైన ఈ పోరాటం, ఇప్పుడు విద్యారంగంలో విప్లవాత్మక సంస్కరణల దిశగా అడుగులు వేయాలి" అని పేర్కొన్నారు. పరీక్షల అక్రమాలు, ప్రశ్న పత్రాల లీక్‌లపై చర్యలు తీసుకోవాలని, ప్రధాన్ రాజీనామా చేయాలని కోరుతూ వాంగ్‌చుక్ 26 రోజుల పాటు నిరాహార దీక్ష చేసిన సంగతి తెలిసిందే. మరోవైపు, గత 10 రోజులుగా దేశంలో చోటుచేసుకున్న పరిణామాలతో తీవ్ర మనస్తాపానికి గురయ్యానని, పరీక్షల వివాదాన్ని దేశ వ్యతిరేక శక్తులు వాడుకోకుండా చూడటానికే తప్పుకుంటున్నానని ధర్మేంద్ర ప్రధాన్ తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి తన రాజీనామా లేఖను పంపారు. విద్యార్థుల భవిష్యత్తు, పరీక్షల విశ్వసనీయత కాపాడటానికే ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ఈ పరిణామంతో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఆందోళన చేస్తున్న విద్యార్థులు సంబరాలు చేసుకున్నారు. ప్రజలు ఐక్యంగా ప్రశ్నిస్తే ఎంతటి ప్రభుత్వమైనా దిగిరాక తప్పదని విద్యార్థి నాయకులు వ్యాఖ్యానించారు.

ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా... కేంద్ర విద్యాశాఖ నూతన మంత్రిగా ప్రహ్లాద్ జోషి

-నీట్ వివాదం నేపథ్యంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా
-నూతన విద్యాశాఖ మంత్రిగా ప్రహ్లాద్ జోషికి అదనపు బాధ్యతలు
-ప్రధాన్ రాజీనామాను తక్షణమే ఆమోదించిన రాష్ట్రపతి
-కార్క్రోచ్ జనతా పార్టీ నిరసనలతో పెరిగిన ఒత్తిడి

(జూలై - 25- హంస కలంవార్త)

ప్రస్తుతం ఆహారం, పునరుత్పాదక ఇంధన శాఖల మంత్రిగానూ జోషి బాధ్యతలుశేవ్యాప్తంగా తీవ్ర సంచలనం సృష్టించిన నీట్ పేపర్ లీక్ వివాదం కేంద్ర మంత్రివర్గంలో కీలక మార్పుకు దారితీసింది. కాక్రోచ్ జనతా పార్టీ ఉద్యమం నేపథ్యంలో, నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేశారు. ఆయన రాజీనామాకు రాష్ట్రపతి ఆమోదం లభించింది. అనంతరం, ఆయన స్థానంలో సీనియర్ కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషికి విద్యాశాఖ అదనపు బాధ్యతలను అప్పగిస్తూ మోదీ సర్కారు నిర్ణయం తీసుకుంది. నీట్ పేపర్ లీక్ వ్యవహారంలో కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా వెల్లువెత్తిన నిరసనల నేపథ్యంలో ధర్మేంద్ర ప్రధాన్ తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొన్నారు. ఈ క్రమంలో ఆయన తన రాజీనామాను సమర్పించారు. ప్రధానమంత్రి సలహా మేరకు, రాజ్యాంగంలోని ఆర్టికల్ 75(2) ప్రకారం ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాను రాష్ట్రపతి తక్షణమే ఆమోదించారు. నూతన విద్యాశాఖ మంత్రిగా నియమితులైన 64 ఏళ్ల ప్రహ్లాద్ జోషి, కర్ణాటకలోని ధార్వాడ్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి 2004 నుంచి ఎంపీగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. గతంలో కేంద్ర బొగ్గు, గనులు, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రిగా (2019-2024) సమర్థంగా పనిచేశారు. ప్రస్తుతం ఆయన ఆహార (ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ అన్న యోజన), పునరుత్పాదక ఇంధన (పీఎం సూర్య ఘర్ యోజన) శాఖల మంత్రిగానూ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. కర్ణాటకలో మధ్యాహ్న భోజన పథకాలతో ఆయనకు గతంలో అనుబంధం ఉంది. ఈ నియామక ప్రకటన వెలువడే సమయానికి ప్రహ్లాద్ జోషి తన నియోజకవర్గంలో పర్యటనలో ఉన్నారు. విషయం తెలిసిన వెంటనే ఆయన పర్యటనను అర్ధాంతరంగా ముగించుకుని, హుబ్లీ నుంచి రాత్రి 7:30 గంటల విమానంలో ఢిల్లీకి తిరుగుపయనమయ్యారు. ఈ సందర్భంగా 'ఎక్స్' వేదికగా స్పందిస్తూ, ధర్మేంద్ర ప్రధాన్ పదవీకాలంలో నూతన జాతీయ విద్యా విధానం (NEP 2020) అమలుతో పాటు అనేక సంస్కరణలు జరిగాయని ప్రశంసించారు.

పటాన్చెరులో నిర్మించినసూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ను వెంటనే ప్రారంభించాలి.....

-సంతకాల సేకరణ ప్రారంభించిన సిపిఎం నేత కే రాజయ్య...
-రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్ర విడనాడాలి...
-ప్రజల ప్రాణాలను కాపాడాలి...
-పరిశ్రమలు, జాతీయ రహదారిపై రోజు ప్రమాదాలే....

(జూలై - 25- హంస కలంవార్త)

పటాన్చెరులో నిర్మించిన సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ను వెంటనే ప్రారంభించాలని నేడు పటాన్చెరులోని ఫ్రీడమ్ పార్క్ వద్ద సిపిఎం పార్టీ పటాన్చెరు ఏరియా కమిటీ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే రాజయ్య మాట్లాడుతూ ఆసియా ఖండంలోని అతిపెద్ద పారిశ్రామిక వాడైన పటాన్చెరులో 300 కోట్ల రూపాయలతో సిఎస్ఆర్ నిధులతో నిర్మించిన సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ను వెంటనే ప్రారంభించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వేలాది పరిశ్రమలు ఉన్న పటాన్చెరు పాశం మైలారం పారిశ్రామిక వాడలో దాదాపు రెండు లక్షల పైగా కార్మికుల సంఖ్య ఉన్నదని అన్నారు. అనునిత్యం ఇస్నాపూర్ పటాన్చెరు ఇతర ప్రాంతాలకు ఎంతో మంది జాతీయ రహదారిపై ప్రయాణం చేస్తూ అనేకలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.. వైద్య సదుపాయం కోసం చందానగర్, హైదరాబాద్ ఇతర ప్రాంతాలకు వెళ్తున్నారని అన్నారు. జాతీయ రహదారి మీదుగా అనునిత్యం అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని గుర్తు చేశారు. కార్మికుల ప్రయోజనం కోసం సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వెంటనే ప్రారంభిస్తే అనేక ప్రమాదాలను నివారించవచ్చని అన్నారు. గత సంవత్సరం పాశమైలారం పారిశ్రామిక వాడలో సిగాచి పరిశ్రమలో ప్రమాదంలో 54 మంది కార్మికులు మృతి చెందిన విషయం అందరికి తెలిసినది. కానీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అందుబాటులో ఉంటే అనేక ప్రమాదాలను అరికట్టడానికి, కార్మికుల ప్రాణాలను కాపాడడానికి, అవకాశం ఉండేదని అన్నారు. కార్మికుల సమస్యలను దృష్టిలో ఉంచుకొని గత నాలుగు సంవత్సరాల క్రితం అప్పట్లో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం హాస్పిటల్ నిర్మాణాన్ని ప్రారంభించింది అని గుర్తు చేశారు. సంవత్సరం పూర్తయిన సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ను ప్రారంభం చేయడంలో తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. హాస్పిటల్ ను ప్రారంభం చేసే విషయంలో టిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు నువ్వా నేనా అన్నట్లుగా పై చేయి సాధించేందుకు ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఆ కారణంతో హాస్పిటల్ ప్రారంభానికి నోచుకోవడం లేదని అన్నారు. పటాన్చెరు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ను ప్రారంభిస్తే అనేక ప్రమాదాలను నివారించడానికి అవకాశం ఉంటుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి పటాన్చెరువు లోఅత్యాధునిక సౌకర్యాలతో నిర్మించిన పటాన్చెరువు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ను వెంటనే ప్రారంభించాలనిడిమాండ్ చేశారు... లేనిపక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రజానీకాన్ని సమీకరించి ఆందోళనను మరింత తీరుతానం చేసామని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ డివిజన్ కార్యదర్శి బి నాగేశ్వరరావు, సిపిఎం పార్టీ ఏరియా కమిటీ సభ్యులు పాండురంగారెడ్డి, సత్తిబాబు, ప్రదీప్, నిరంజన్, శివరాజ్, నర్సింగ్ రావు ఇతరులు పాల్గొన్నారు

ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు నన్ను హీరోను చేయొద్దు: అభిజీత్ దీప్కే

-నీట్ వివాదంలో కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా
-వ్యక్తి పూజతోనే దేశం నాశనమైందని, తనను హీరో చేయొద్దని కోరిన అభిజీత్ దీప్కే
-ఇది తొలి వికెట్ మాత్రమే, విద్యా వ్యవస్థను మార్చే వరకు పోరాటం ఆగదన్న దీప్కే
-ప్రధాని మోదీని ఉద్దేశిస్తూ 'మామూ, తెల్లారింది' అంటూ వ్యంగ్యాస్త్రాలు
-మృతుల కుటుంబాలకు కోటి పరిహారం, ఆందోళనకారులపై కేసులు ఎత్తివేయాలని డిమాండ్

(జూలై - 25- హంస కలంవార్త)

నీట్ పరీక్షల లీకేజీ వివాదం చివరకు కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు దారితీసింది. విద్యార్థుల ఆందోళనల నేపథ్యంలో ఆయన తన పదవికి రాజీనామా చేయగా, ఈ పరిణామంపై ఉద్యమానికి నాయకత్వం వహించిన 'కాక్రోజ్ జనతా పార్టీ' వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే తీవ్రంగా, భావోద్వేగంగా స్పందించారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు తనను హీరోగా కీర్తించవద్దని, ఆ ఘనత తనది కాదని ఆయన స్పష్టం చేశారు. "ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు నన్ను హీరోను చేయకండి. దయచేసి ఆ తప్పు చేయొద్దు. ఒక వ్యక్తిని హీరోను చేయడం వల్లే ఈ దేశం నాశనమైంది. ఒక వ్యక్తిని రాజ్యాంగం కంటే, వ్యవస్థల కంటే గొప్పవాడిని చేశారు. సమస్య కంటే వ్యక్తిని గొప్పగా చూసినప్పుడు, ఆ వ్యక్తి దేశాన్ని నాశనం చేయక తప్పదు. కాబట్టి ఎవరూ నన్ను హీరోను చేయవద్దు. నినాదాలు చేయాలనుకుంటే 'భారత్ మాతా కీ జై', 'ఇంక్విలాబ్ జిందాబాద్' అని నినదించండి" అని జంతర్ మంతర్ వద్ద గుమిగూడిన విద్యార్థులను ఉద్దేశించి దీప్కే అన్నారు. ప్రధాని మోదీని ఉద్దేశించి "సుబహ్ హో గయీ మామూ" (మామా, తెల్లారింది) అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. "ఇప్పుడు ప్రజాస్వా మ్యానికి ఉదయం అయింది. దేశ ప్రజలు మేల్కొన్నారు. నేను చెప్పినట్లే ఇది తొలి వికెట్ మాత్రమే. ఇక్కడితో మేము ఆగబోము. ఇది కేవలం ఆరంభం మాత్రమే," అని ఆయన హెచ్చరించారు. ఈ విజయం సామాన్యుడిదని, వ్యవస్థ సృష్టించిన మురికి గుంట నుంచి బయటకు వచ్చిన 'బొద్దింకల' విజయమని అభివర్ణించారు. ఇది దేశ యువత, భవిష్యత్తు, భారతదేశ కలకు దక్కిన విజయమని పేర్కొన్నారు. ఇక, యువతను కాక్రోచ్ లంటూ వ్యాఖ్యానించిన సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ కు ధన్యవాదాలు తెలుపుతున్నామని దీప్కే అన్నారు. ఆయన వల్లే ఇవాళ ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా సాధ్యమైందని వ్యాఖ్యానించారు. గత 36 రోజులుగా 45 డిగ్రీల ఎండలో, వర్షంలో, పోలీసులు నీళ్లు, ఆహారం నిలిపివేసినా మొక్కవోని దీక్షతో పోరాడిన విద్యార్థులకు, వాలంటీర్లకు దీప్కే సెల్యూట్ చేశారు. ఈ దేశం ఎవరో ఒకరి మనసు ప్రకారం కాదని, రాజ్యాంగం ప్రకారమే నడుస్తుందని విద్యార్థులు నిరూపించారని ప్రశంసించారు. "ఒకప్పుడు జంతర్ మంతర్ వద్ద స్వాతంత్ర్యం కోసం తెల్లదొరలతో పోరాడాం. ఇప్పుడు నల్లదొరలను తరిమికొట్టాం" అని ఆయన వ్యాఖ్యానించారు. అయితే, ఈ పోరాటం ఇంకా ముగియలేదని అభిజీత్ దీప్కే స్పష్టం చేశారు. ప్రభుత్వంతో ఇంకా చర్చలు జరగాల్సి ఉందని తెలిపారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా ఆమోదం, నీట్ వివాదంలో ప్రాణాలు కోల్పోయిన విద్యార్థుల కుటుంబాలకు రూ. 1 కోటి నష్టపరిహారం, ఆందోళనకారులపై ఎలాంటి చట్టపరమైన చర్యలు తీసుకోబోమని ప్రభుత్వం నుంచి లిఖితపూర్వక హామీ తీసుకుంటామని ప్రకటించారు. విద్యా వ్యవస్థను సమూలంగా మార్చే వరకు తమ పోరాటం ఆగదని ఆయన ప్రతిజ్ఞ చేశారు. ఈ ఉద్యమంలో పోలీసు లాఠీ దెబ్బలు తిన్న విద్యార్థులను స్మరించుకుంటూ ఈ సాయంత్రం దేశవ్యాప్తంగా శాంతియుత కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించాలని పిలుపునిచ్చారు.

ఉజ్జయిని మహంకాళి బోనాలు.. అధికారులకు తలసాని కీలక సూచనలు

-ఆగస్టు 2న సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాలు
-వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించిన తలసాని శ్రీనివాస్
-పోలీసుల పాత్ర అత్యంత కీలకమన్న తలసాని

(జూలై - 25- హంస కలంవార్త)

సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాల జాతరను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలని బీఆర్ఎస్ నేత, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆదేశించారు. ఆగస్టు 2న జరగనున్న బోనాల ఉత్సవాల నిర్వహణపై ఆలయ ప్రాంగణంలో ఈరోజు వివిధ శాఖల అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. అంతకుముందు ఆలయ పరిసరాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా తలసాని మాట్లాడుతూ... అమ్మవారి దర్శనం, బోనాల సమర్పణ కోసం రాష్ట్రం నలుమూలల నుంచి లక్షలాది మంది భక్తులు తరలివస్తారని పేర్కొన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడటంలో పోలీసుల పాత్ర అత్యంత కీలకమని, శాంతిభద్రతల పరిరక్షణకు అదనపు బలగాలను మోహరించడంతో పాటు అత్యాధునిక సీసీ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. ఆగస్టు 2న బోనాలు, ఆగస్టు 3న సాయంత్రం జరిగే ఫలహార బండ్ల ఊరేగింపు పూర్తయ్యే వరకు ట్రాఫిక్ డైవర్షన్లు సమర్థవంతంగా అమలు చేయాలని స్పష్టం చేశారు. అలాగే వర్షాలు సమృద్ధిగా కురిసి ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఇదిలా ఉండగా, జాతర సందర్భంగా మహంకాళి అమ్మవారికి సమర్పించే ప్రత్యేక చీర తయారీ పనులను తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆలయంలో పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సమీక్షా సమావేశంలో ఆలయ ఈవో మనోహర్ రెడ్డి, లా అండ్ ఆర్డర్ ఏసీపీ శ్రీధర్, జోనల్ కమిషనర్ మంగతాయారు, హెల్త్ ఆఫీసర్ వర్షితతో పాటు వివిధ శాఖల అధికారులు, ఆర్య సమాజ్, డెక్కన్ మానవ సేవా సమితి ప్రతినిధులు పాల్గొన్నారు.

రేపే ఈ ఏడాదిలో షార్టెస్ట్ డే.. వేగంగా తిరుగుతున్న భూమి!

-ఈ ఆదివారమే 2026 సంవత్సరంలో అత్యంత తక్కువ సమయం కలిగిన రోజు
-సాధారణం కంటే 0.65 మిల్లీసెకన్లు ముందుగానే ముగియనున్న రోజు
-భూభ్రమణ వేగంలోని మార్పులతో జీపీఎస్ వంటి వ్యవస్థలపై ప్రభావం
-అయితే దీర్ఘకాలంలో భూభ్రమణ వేగం తగ్గుతోందన్న శాస్త్రవేత్తలు

(జూలై - 25- హంస కలంవార్త)

ఈ ఏడాదిలో అత్యంత తక్కువ నిడివి కలిగిన రోజు సమీపిస్తోంది. జూలై 26, ఆదివారం (రేపు) భూమి తన అక్షం చుట్టూ ఒక పూర్తి భ్రమణాన్ని సాధారణ 24 గంటల కంటే సుమారు 0.65 మిల్లీసెకన్ల వేగంగా పూర్తి చేస్తుందని శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు. టైమ్‌అండ్‌డేట్.కామ్ నివేదిక ప్రకారం, అంతర్జాతీయ భూభ్రమణ రిఫరెన్స్ సిస్టమ్స్ సర్వీస్ (ఐఈఆర్ఎస్) ఈ వివరాలను వెల్లడించింది. కంటి రెప్పపాటు కంటే తక్కువైన ఈ మార్పును మానవులు గుర్తించలేకపోయినప్పటికీ, అత్యాధునిక సాంకేతిక వ్యవస్థలపై దీని ప్రభావం ఉంటుంది. భూభ్రమణ వేగం ఎప్పుడూ స్థిరంగా ఉండదు. చంద్రుడి గురుత్వాకర్షణ, భూమి అంతర్భాగంలోని ద్రవ కదలికలు, వాతావరణ పరిస్థితులు వంటి అనేక అంశాలు దీనిపై ప్రభావం చూపుతాయి. గత కొన్నేళ్లుగా, ముఖ్యంగా 2020 నుంచి భూమి భ్రమణ వేగం పెరిగింది. దీనివల్ల పలుమార్లు అత్యంత స్వల్ప నిడివి గల రోజులు నమోదయ్యాయి. అయితే, గత ఏడాదితో పోలిస్తే (2025 జూలై 10న 1.37 మిల్లీసెకన్లు తక్కువ) ఈసారి వేగం కాస్త తగ్గిందని గణాంకాలు చెబుతున్నాయి. గత దశాబ్దంలో అత్యధిక వేగాన్ని భూమి ఇప్పటికే దాటిందని మాస్కో స్టేట్ యూనివర్సిటీ నిపుణుడు లియోనిడ్ జోటోవ్ పేర్కొన్నారు. ఆసక్తికరమైన అంశమేమిటంటే, స్వల్పకాలంలో భూమి వేగంగా తిరుగుతున్నప్పటికీ, దీర్ఘకాలంలో దాని భ్రమణ వేగం క్రమంగా తగ్గుతోందని పరిశోధనలు స్పష్టం చేస్తున్నాయి. వాతావరణ మార్పుల కారణంగా ధ్రువాల వద్ద మంచు కరిగి, ఆ నీరు భూమధ్యరేఖ వైపు విస్తరించడమే ఇందుకు ప్రధాన కారణమని భావిస్తున్నారు. ఈ మార్పు శతాబ్దానికి 1.33 మిల్లీసెకన్ల చొప్పున

జరుగుతోందని, గత 3.6 మిలియన్ ఏళ్లలో ఇది అత్యధికమని వియన్నా, జూరిచ్ విశ్వవిద్యాలయాల శాస్త్రవేత్తల అధ్యయనంలో తేలింది. ఈ మిల్లీసెకన్ల కాల వ్యత్యాసాలు జీపీఎస్, గెలీలియో, గ్లోనాస్ వంటి గ్లోబల్ నావిగేషన్ శాటిలైట్ సిస్టమ్‌లకు అత్యంత కీలకం. ఇవి భూమి యొక్క కచ్చితమైన భ్రమణ స్థితిపై ఆధారపడి పనిచేస్తాయి. సమయం, వేగంలో వచ్చే అత్యంత స్వల్ప తేడాలు కూడా స్థానాన్ని గుర్తించడంలో పెను మార్పులకు దారితీస్తాయి. అంతరిక్ష ప్రయోగాలకు కూడా ఈ డేటా ఎంతో ఆవశ్యకం.

ఇందిరమ్మ ఇళ్ల కోసం కాల్ సెంటర్.. ప్రారంభించిన మంత్రి పొంగులేటి

-ఇందిరమ్మ ఇళ్ల సందేహాల నివృత్తికి ప్రత్యేక కాల్ సెంటర్
-040-24603572 హెల్ప్‌లైన్‌ను ప్రారంభించిన మంత్రి పొంగులేటి
-దరఖాస్తుకు ఆధార్ ఒక్కటే చాలు, ఇతర పత్రాలు అవసరం లేదు
-ఇల్లు రాకపోతే రూ.10 వేల డిపాజిట్ వెనక్కి వస్తుంది
-లబ్ధిదారుడు రూ.6 లక్షలు చెల్లిస్తే చాలు, ప్రభుత్వం రూ.5 లక్షల సబ్సిడీ

(జూలై - 25- హంస కలంవార్త)

హైదరాబాద్ నగరంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ టవర్స్ పథకంపై ప్రజల్లో నెలకొన్న సందేహాలను నివృత్తి చేసేందుకు ప్రత్యేక కాల్ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. శనివారం హౌసింగ్ బోర్డు కార్యాలయంలో రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఈ హెల్ప్‌లైన్‌ను ప్రారంభించారు. ఈ పథకానికి సంబంధించి ఎలాంటి అపోహలకు తావులేకుండా పూర్తి సమాచారం అందించడమే లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ, ప్రజలు దళారులను నమ్మకుండా నేరుగా 040-24603572 నంబర్‌కు ఫోన్ చేసి అధికారిక సమాచారం పొందాలని సూచించారు. ఈ కాల్ సెంటర్ ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పనిచేస్తుందని, తెలుగు, హిందీ, ఇంగ్లీష్, ఉర్దూ భాషల్లో సమాచారం అందిస్తుందని తెలిపారు.

-దరఖాస్తుకు ఆధార్ ఒక్కటే చాలు

దరఖాస్తు చేసుకునే సమయంలో కేవలం ఆధార్ నంబర్ ఉంటే సరిపోతుందని, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు అప్‌లోడ్ చేయాల్సిన అవసరం లేదని మంత్రి స్పష్టం చేశారు. లాటరీ సమయంలో ఆ పత్రాలను సమర్పించవచ్చన్నారు. దరఖాస్తు సమయంలో రూ.10,000 ఈఎండీని కేవలం యూపీఐ లేదా నెట్ బ్యాంకింగ్ ద్వారానే చెల్లించాలని తెలిపారు. ఒకవేళ లాటరీలో ఇల్లు కేటాయించకపోతే, ఆ మొత్తం తిరిగి అదే ఖాతాకు జమ అవుతుందని భరోసా ఇచ్చారు.

-అర్హతలు, ప్రయోజనాలు

హైదరాబాద్ క్యూర్ పరిధిలో పదేళ్లుగా నివసిస్తున్న వారు, కుటుంబ వార్షిక ఆదాయం రూ.6 లక్షల లోపు ఉన్నవారు ఈ పథకానికి అర్హులని మంత్రి వివరించారు. దరఖాస్తుదారుడికి గానీ, కుటుంబ సభ్యులకు గానీ ఓఆర్ఆర్, క్యూర్ పరిధిలో సొంత ఇల్లు లేదా ప్లాట్ ఉండకూడదన్నారు. సుమారు 525 చదరపు అడుగుల విస్తీర్ణంలో 1బీఎఖ ఫ్లాట్‌ను నిర్మిస్తున్నామని, దీని మార్కెట్ విలువ రూ.40-60

లక్షల వరకు ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం రూ.5 లక్షల సబ్సిడీ ఇవ్వనుండగా, లబ్ధిదారుడు కేవలం రూ.6 లక్షలు చెల్లిస్తే సరిపోతుందన్నారు. దీంతో పాటు 20 నుంచి 25 గజాల అవిభాజ్య వాటా (UDS) స్థలాన్ని కూడా లబ్ధిదారుని పేరిట రిజిస్ట్రేషన్ చేస్తామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పానికి అనుగుణంగా తొలి విడతలో 16 నియోజకవర్గాల్లో 7,680 ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని పొంగులేటి తెలిపారు. అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అర్హుల సంఖ్య ఎక్కువగా ఉంటే లాటరీ ద్వారా పారదర్శకంగా ఇళ్లను కేటాయిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ శాఖ ప్రత్యేక కార్యదర్శి వి.పి.గౌతమ్, హౌసింగ్ బోర్డు సీఈ రమణారెడ్డి పాల్గొన్నారు.

స్మగ్లర్లతో చేతులు కలిపిన ఫారెస్ట్ అధికారి.. పవన్ కల్యాణ్ సీరియస్

-ఎర్రచందనం స్మగ్లర్లకు సహకరించేవారిని ఉపేక్షించబోమని పవన్ హెచ్చరిక
-కడప జిల్లాలో రూ.1.5 కోట్ల విలువైన ఎర్రచందనం దుంగల స్వాధీనం
-స్మగ్లర్లకు సహకరించిన ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ అరెస్ట్
-అధికారి పాత్రపై లోతైన విచారణకు ఉప ముఖ్యమంత్రి ఆదేశం
-ప్రధాన సూత్రధారులను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాల ఏర్పాటుకు సూచన

(జూలై - 25- హంస కలంవార్త)

ఎర్రచందనం అక్రమ రవాణా ముఠాలకు సహకరిస్తే వారు ఎవరైనా సరే, ఎంతటివారైనా ఉపేక్షించే ప్రసక్తే లేదని ఉప ముఖ్యమంత్రి, అటవీ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ తీవ్రంగా హెచ్చరించారు. స్మగ్లింగ్‌కు పాల్పడేవారిపై ఉక్కుపాదం మోపుతామని, ఈ వ్యవహారంలో ప్రభుత్వ అధికారుల పాత్ర ఉన్నట్లు తేలితే మరింత కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు. ఎర్రచందనం అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టేందుకు 'ఆపరేషన్ అరణ్య'ను ఎప్పటికప్పుడు సమీక్షిస్తానని ఆయన తెలిపారు. కడప జిల్లా అవధూత కాశినాయన మండలంలో శనివారం రూ.1.5 కోట్ల విలువైన 78 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్న ఘటనపై ఆయన అటవీ, పోలీసు ఉన్నతాధికారులతో మాట్లాడారు. ఈ కేసుకు సంబంధించి ఇద్దరు అంతర్రాష్ట్ర స్మగ్లర్లతో పాటు వారికి సహకరించిన ఫారెస్ట్ బీట్ ఆఫీసర్‌ను అరెస్టు చేసినట్లు అధికారులు పవన్ కల్యాణ్‌కు వివరించారు. శనివారం తెల్లవారుజామున వరికుంట్ల గ్రామ సమీపంలో ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక దళం, రాష్ట్ర ఇంటెలిజెన్స్ బృందానికి అందిన కచ్చితమైన సమాచారంతో వాహనాలను తనిఖీ చేశారు. ఇంటి సామాగ్రి ముసుగులో బొలెరో మ్యాక్స్ ట్రక్కులో దుంగలను తరలిస్తున్న హర్యానాకు చెందిన సన్నీ, రమేశ్ అనే ఇద్దరిని అదుపులోకి తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. వారి నుంచి వాహనాన్ని, దుంగలను స్వాధీనం చేసుకున్నారు. విచారణలో భాగంగా, జ్యోతి ఫారెస్ట్ బీట్‌లో పనిచేస్తున్న బీట్

ఆఫీసర్ మల్లికార్జునుడు ఈ ముఠాకు సహకరిస్తున్నట్లు తేలడంతో అతడిని కూడా అరెస్టు చేసినట్లు వెల్లడించారు. ఈ కేసు వెనుక బెంగళూరు, హర్యానా, కోల్‌కతా కేంద్రాలుగా పనిచేస్తున్న ప్రధాన సూత్రధారులు ఉన్నట్లు గుర్తించామన్నారు. ఈ నేపథ్యంలో, ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ప్రధాన సూత్రధారులను వెంటనే అరెస్టు చేయాలని పవన్ కల్యాణ్ అధికారులను ఆదేశించారు. ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ మల్లికార్జునుడి పాత్రపై సమగ్ర విచారణ జరిపి, నివేదిక సమర్పించాలని సూచించారు.

ఏపీలో ఇంజినీరింగ్ ఫీజులు ఖరారు.. కనీస ఫీజు ఎంతంటే?

-ఏపీలో ప్రైవేట్ ఇంజినీరింగ్ కాలేజీల ఫీజులు ఖరారు
-బీటెక్ కనీస వార్షిక ఫీజు రూ.47 వేలుగా నిర్ణయం
-సీఎం చంద్రబాబు నేతృత్వంలోని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ
-బీటెక్ తో పాటు బీఆర్క్, మెరైన్ ఇంజినీరింగ్ ఫీజులు కూడా ఖరారు
-కాలేజీ, కోర్సును బట్టి ఫీజులు మారే అవకాశం

(జూలై - 25- హంస కలంవార్త)

ఆంధ్రప్రదేశ్‌లో ఇంజినీరింగ్ విద్యనభ్యసించాలనుకునే విద్యార్థులకు ప్రభుత్వం కీలక అప్‌డేట్ ఇచ్చింది. రాష్ట్రంలోని ప్రైవేట్ ఇంజినీరింగ్ కాలేజీలకు సంబంధించి ఫీజులను ఖరారు చేస్తూ సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీని ప్రకారం, బీటెక్ కోర్సుకు కనీస వార్షిక ఫీజును రూ.47 వేలుగా నిర్ణయించింది. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో ఇంజి నీరింగ్ అడ్మిషన్ల ప్రక్రియకు మార్గం సుగమమైంది. బీటెక్‌తో పాటు బీఆర్క్ (B.Arch), మెరైన్ ఇంజినీరింగ్ వంటి ఇతర వృత్తి విద్యా కోర్సులకు కూడా ఫీజులను ఖరారు చేసింది. అయితే, అన్ని కాలేజీల్లోనూ ఇదే ఫీజు ఉండదు. ఆయా కాలేజీల్లో ఉన్న మౌలిక సదుపాయాలు, కోర్సును బట్టి ఫీజుల నిర్మాణంలో మార్పులు ఉంటాయని తెలుస్తోంది. ఈ కొత్త ఫీజుల విధానం తక్షణమే అమల్లోకి రానుంది. ప్రభుత్వం

నిర్ణయించిన ఈ కనీస ఫీజు ఆధారంగా, ఒక్కో కాలేజీకి వేర్వేరుగా ఫీజులు వర్తిస్తాయి. త్వరలో ప్రారంభం కానున్న ఇంజినీరింగ్ కౌన్సెలింగ్ నాటికి ఫీజుల విషయంలో విద్యార్థులు, తల్లిదండ్రులకు స్పష్టత ఇవ్వడానికే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.

ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా.. ప్రజాస్వామ్యం పనిచేస్తోందన్న కమల్ హాసన్

-ఇది ప్రజాస్వామ్య స్ఫూర్తికి నిదర్శనమన్న నటుడు కమల్ హాసన్
-విద్యా, పరీక్షల సంస్కరణలపై జాతీయ కమిషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్
-నీట్-యూజీ పేపర్ లీక్ ఆరోపణలు, విద్యార్థుల నిరసనల నేపథ్యంలో ఈ పరిణామం



(జూలై - 25- హంస కలంవార్త)

నీట్-యూజీ వంటి పోటీ పరీక్షల్లో చోటుచేసుకున్న అవకతవకలపై దేశవ్యాప్తంగా విద్యార్థులు చేపట్టిన ఆందోళనల నేపథ్యంలో, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేశారు. మంత్రి రాజీనామాను నటుడు, రాజకీయ నాయకుడు కమల్ హాసన్ స్వాగతించారు. ఘర్షణల కంటే చర్చల ద్వారానే ప్రజాస్వామ్యం సమర్థవంతంగా పనిచేస్తోందనడానికి ఇది ఒక నిదర్శనమని ఆయన అభివర్ణించారు. శనివారం 'ఎక్స్' వేదికగా ఆయన స్పందిస్తూ, "సంఘర్షణల స్థానంలో చర్చలకు తావు లభించడం శుభపరిణామం. ఇది ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటిచెబుతోంది. గాంధీజీ నడయాడిన ఈ గడ్డపై పెల్లెట్ గన్లు, ఎలక్ట్రిక్ షాక్ లాఠీలకు తావు లేదు. అదే సమయంలో భద్రతా సిబ్బందిపై దాడులు, ప్రభుత్వ ఆస్తులు ధ్వంసం వంటి ఘటనలపై నిష్పాక్షిక విచారణ జరగాలి. జవాబుదారీతనం అనేది కేవలం ఒక వర్గానికే పరిమితం కాకూడదు" అని పేర్కొన్నారు. ఈ పరిణామం కేవలం ప్రశ్నాపత్రాల లీకేజీ వివాదానికే పరిమితం కాకుండా, విద్యా వ్యవస్థలో సమూల సంస్కరణలకు నాంది పలకాలని కమల్ హాసన్ సూచించారు. పరీక్షలపై విద్యార్థుల్లో విశ్వసనీయతను పునరుద్ధరించడం, వారిపై ఒత్తిడిని తగ్గించడం మరియు వ్యవస్థను ఆధునికీకరించడమే లక్ష్యంగా మూడు నెలల కాలపరిమితితో కూడిన 'జాతీయ విద్యా, పరీక్షల సంస్కరణల కమిషన్'ను ఏర్పాటు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సంస్కరణల ప్రక్రియలో తమిళనాడు దృక్కోణాన్ని కూడా పరిగణనలోకి తీసుకోవాలని, నీట్ వంటి పరీక్షల వల్ల కలిగే అనర్థాలకు విద్యార్థిని అనిత మరణమే తొలి హెచ్చరిక అని ఆయన గుర్తుచేశారు. నీట్-యూజీ పేపర్ లీక్ ఆరోపణలపై కాక్రోచ్ జనతా పార్టీ ఆధ్వర్యంలో విద్యార్థులు ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిరవధిక నిరసనలు చేపట్టారు. ప్రముఖ సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ నిరాహార దీక్షకు దిగడంతో ఈ ఆందోళనలు మరింత ఉద్ధృతమయ్యాయి. అన్ని వైపుల నుంచి వ్యక్తమైన తీవ్ర ఒత్తిడి కారణంగా ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేశారు.

థియేటర్లలో పెద్ద సర్‌ప్రైజ్ ఉంటుంది: 'న్యూటన్స్ థర్డ్ లా'పై హీరో సుమంత్

-సుమంత్ హీరోగా నటించిన 'న్యూటన్స్ థర్డ్ లా' థ్రిల్లర్ చిత్రం
-జులై 31న థియేటర్లలో విడుదల కానున్నట్టు ప్రకటన
-'మళ్లీ రావా' తర్వాత సింగిల్ సిట్టింగ్‌లోనే ఈ కథను ఓకే చేశానన్న సుమంత్
-ఈ సినిమా థ్రిల్లర్ జానర్‌ను రీడిఫైన్ చేస్తుందని దర్శకుడు రాజేశ్ కర్ణ ధీమా
-ట్రైలర్ లాంచ్ వేడుకకు ముఖ్య అతిథిగా హాజరైన హీరో అడివి శేష్

(జూలై - 25- హంస కలంవార్త)

హీరో సుమంత్ ప్రధాన పాత్రలో, ఈటీవీ విన్ నిర్మాణంలో తెరకెక్కిన యూనిక్ థ్రిల్లర్ 'న్యూటన్స్ థర్డ్ లా'. రాజేశ్ కర్ణ దర్శకత్వం వహించిన ఈ చిత్రం జులై 31న థియేటర్లలో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా చిత్రబృందం ట్రైలర్‌ను విడుదల చేసింది. ఈ కార్యక్రమానికి ప్రముఖ హీరో అడివి శేష్ ముఖ్య అతిథిగా హాజరై సందడి చేశారు. ట్రైలర్‌ను వీక్షించిన అనంతరం అడివి శేష్ మాట్లాడుతూ, "'న్యూటన్స్ థర్డ్ లా' ట్రైలర్ చాలా బాగుంది. ఒక సీట్ ఎడ్జ్ థ్రిల్లర్‌లా అనిపిస్తోంది. దర్శకుడు రాజేశ్ నాకు మంచి స్నేహితుడు. సుమంత్ నా ఫేవరెట్ బ్రో. నా మొదటి సినిమా నుంచి నాకు ఎంతో సపోర్ట్‌గా ఉన్నారు. జగపతి బాబు గారు చాలా స్టైలిష్‌గా కనిపిస్తున్నారు. జులై 31న ఈ సినిమాను అందరూ ఆదరించాలి'' అని కోరారు. హీరో సుమంత్ మాట్లాడుతూ సినిమాపై తనకున్న నమ్మకాన్ని పంచుకున్నారు. "'మళ్లీ రావా' తర్వాత సింగిల్ సిట్టింగ్‌లోనే ఓకే చేసిన కథ ఇది. ఈ సినిమాలో హీరో స్క్రీన్‌ప్లే. ప్రతి పాత్రకూ ప్రాధాన్యత ఉండటంతో పాటు, కథను మలుపు తిప్పే అవకాశం ఉంటుంది. అందుకే ఈ సినిమాను అంగీకరించాను. మంచి థ్రిల్ ఉన్నప్పటికీ, దీని సెంట్రల్ డ్రామా ఫ్యామిలీ చుట్టూ తిరుగుతుంది. అందుకే ఈటీవీ విన్ ఫ్యామిలీ ఆడియన్స్‌ను కూడా ఇది ఆకట్టుకుంటుంది. ట్రైలర్‌లో మేము చాలా తక్కువ కథనే చూపించాం. జులై 31న థియేటర్లకు వస్తే మీకు పెద్ద సర్‌ప్రైజ్ ఉంటుంది," అని తెలిపారు. దర్శకుడు రాజేశ్ కర్ణ మాట్లాడుతూ, "ఈ సినిమా మీకు కచ్చితంగా గొప్ప అనుభూతిని ఇస్తుంది. ఇంటర్వెల్‌కే పైసా వసూల్ ఫీలింగ్ వస్తుంది. క్లైమాక్స్ మైండ్‌బ్లోయింగ్‌గా ఉంటుంది. మహేశ్ బాబు గారి '1 నేనొక్కడినే' సినిమా తర్వాత ఫిల్మ్‌మేకింగ్ గురించి ఎలా చర్చ జరిగిందో, ఈ సినిమా గురించి కూడా అలానే మాట్లాడుకుంటారు. 'న్యూటన్స్ థర్డ్ లా' థ్రిల్లర్ జానర్‌ను రీడిఫైన్ చేస్తుంది" అని ధీమా వ్యక్తం చేశారు. ఈటీవీ విన్ బిజినెస్ హెడ్ సాయి కృష్ణ, కంటెంట్ హెడ్ భరణ్ మాట్లాడుతూ.. వైవిధ్యమైన కథలతో తమ బ్రాండ్‌ను నిర్మిస్తున్నామని, 'న్యూటన్స్ థర్డ్ లా' ఆ కోవలోనిదేనని పేర్కొన్నారు. నిర్మాత హరీశ్, హీరోయిన్ నేహా, సంగీత దర్శకుడు సింజిత్, నటులు త్రినాథ్, రవి వర్మ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని సినిమా విజయంపై విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ చిత్రంలో జగపతిబాబు, అవసరాల శ్రీనివాస్, రవివర్మ, నేహా పఠాన్ తదితరులు కీలక పాత్రలు పోషించారు.

బిజినెస్

అన్నిటికీ కామన్ ఐడీ

న్యూఢిల్లీ:

కొత్తగా బ్యాంకు ఖాతా ఓపెన్ చేయాలన్నా, బీమా పాలసీ తీసుకోవాలన్నా వరుస పెట్టి అప్లికేషన్లు నింపాల్సిందే. ఆధార్, పాన్ కార్డు వివరాలు ఎంటర్ చేయాల్సిందే. త్వరలో ఈ కసరత్తుకు తెరపడనుంది. 'సెంట్రల్ నౌ-యువర్ కస్టమర్ 2.0' (సీకేవైసీ) పేరుతో ప్రభుత్వం కొత్త విధానం తీసుకురాబోతోంది. భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ), క్యాపిటల్ మార్కెట్ నియంత్రణ మండలి సెబీ, భారతీయ జీవిత బీమా నియంత్రణ, అభివృద్ధి మండలి (ఐఆర్‌డీఏఐ) ఇందుకోసం కసరత్తు చేస్తున్నాయి. ఈ విధానం అమల్లోకి వస్తే ఖాతాదారులు పదే పదే అప్లికేషన్లు నింపాల్సిన అవసరం లేకుండా.. ఒకే కామన్ నంబర్‌తో అన్ని రకాల ఆర్థిక సేవలు అందుకోవచ్చు. వచ్చే నెల నుంచే ఈ విధానం అమల్లోకి వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. ముందు బ్యాంకులు, బీమా పాలసీలతో మొదలుపెట్టి, తర్వాత మ్యూచువల్ ఫండ్స్ (ఎంఎఫ్), బ్రోకరేజీ సంస్థలకు కూడా ఈ కామన్ నంబరు విధానాన్ని విస్తరిస్తారని భావిస్తున్నారు.

-ఎలా పని చేస్తుందంటే..

ఖాతా తెరవక ముందే ఆయా వ్యక్తుల ఆధార్, పాన్ నంబరు, చిరునామా వివరాలు ఒక సెంట్రల్ రిజిస్ట్రీలో భద్రపరుస్తారు. కొత్తగా ఎవరికైనా బ్యాంకులో ఖాతా తెరవాలన్నా లేదా బీమా పాలసీ ఇవ్వాలన్నా బ్యాంకులు, బీమా సంస్థలు ఆయా వ్యక్తులకు సంబంధించిన వివరాలను ఖాతాదారుల అనుమతితో మాత్రమే ఈ సెంట్రల్ రిజిస్ట్రీ నుంచి తీసుకుంటాయి. అది కూడా వన్‌టైమ్ పాస్‌వర్డ్ ద్వారా మాత్రమే. ఒకవేళ అప్‌డేటెడ్ వివరాలు కావాలన్నా ఇదే పద్ధతి అనుసరిస్తాయి.

టెక్ దిగ్గజాలపై EU జరిమానాలు.. ట్రంప్ ఆగ్రహం, టారిఫ్‌ల హెచ్చరిక

జులై 25:

అమెరికాకు చెందిన ప్రముఖ టెక్నాలజీ కంపెనీలపై వరుసగా భారీ జరిమానాలు విధిస్తున్న యూరోపియన్ యూనియన్ వైఖరిపై యుఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ చర్యలను చట్టవిరుద్ధమైనవి.. తీవ్రమైన వివక్షతో కూడుకున్నవని అభివర్ణించిన ఆయన, జుఖపై 'సెక్షన్ 301' కింద వాణిజ్య విచారణ ప్రారంభిస్తామని, త్వరలోనే భారీ స్థాయిలో టారిఫ్‌లు (దిగుమతి సుంకాలు) విధిస్తామని హెచ్చరించారు. ట్రంప్ తన సోషల్ మీడియా వేదిక 'ట్రూత్ సోషల్' లో ఈ మేరకు సుదీర్ఘ పోస్ట్ చేశారు. ఎటువంటి బలమైన కారణం లేకుండానే యాపిల్ పై 15 బిలియన్ డాలర్లు, మెటా పై 3 బిలియన్ డాలర్లు, అమెజాన్ పై 2.5 బిలియన్ డాలర్ల చొప్పున ఈయూ జరిమానాలు విధించిందని ట్రంప్ పేర్కొన్నారు. తాజాగా గూగుల్ పై మరో 1 బిలియన్ డాలర్ల (సుమారు 890 మిలియన్ యూరోలు) జరిమానా విధించినట్లు సమాచారం అందిందని, దీంతో గూగుల్‌పై ఈయూ విధించిన మొత్తం జరిమానాలు 18 బిలియన్ డాలర్లకు పైగా దాటాయని ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

-అమెరికా 'పిగ్గీబ్యాంక్' కాదు

అమెరికన్ వ్యాపారాలను, పన్ను చెల్లింపుదారుల సొమ్మును ఐరోపా దేశాలు తమ సొంత అవసరాల కోసం 'పిగ్గీబ్యాంక్' (ఉచిత నిధి) లాగా వాడుకో వడానికి ఇకపై ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతిం చబోమని ట్రంప్ హెచ్చరించారు. బైడెన్ హయాంలో మొదలైన ఈ దోపిడీ ధోరణిని తమ ప్రభుత్వం సహించదని స్పష్టం చేశారు. సెక్షన్ 301 విచారణ అంటే? అమెరికా ట్రేడ్ యాక్ట్ పరిధిలోని 'సెక్షన్ 301' ప్రకారం.. అమెరికన్ వ్యాపార ప్రయోజనాలకు భంగం కలిగించేలా లేదా వివక్ష పూరితంగా వ్యవహరించే విదేశీ వాణిజ్య విధానాలపై విచారణ జరిపే అధికారం యుఎస్ ప్రభుత్వానికి ఉంటుంది. విచారణ అనంతరం ఆయా దేశాలు లేదా కూటముల పై ప్రతీకారంగా భారీ టారిఫ్‌లు, వ్యాపార నిబం ధనలు విధించేందుకు ఇది మార్గం సుగమం చేస్తుంది.

లారస్ లాభంలో 126 శాతం వృద్ధి

హైదరాబాద్ :

లారస్ ల్యాబ్స్.. జూన్‌తో ముగిసిన తొలి త్రైమాసికంలో ప్రోత్సాహకర ఫలితాలను ప్రకటించింది. ఏప్రిల్-జూన్ త్రైమాసికానికి గాను కంపెనీ నికర లాభం ఏకంగా 126 శాతం వృద్ధితో రూ.368 కోట్లుగా నమోదైంది. గత ఏడాది ఇదే కాలంలో లాభం రూ.163 కోట్లుగా ఉంది. సమీక్షా త్రైమాసికంలో మొత్తం ఆదాయం కూడా 29 శాతం వృద్ధితో రూ.1,570 కోట్ల నుంచి రూ.2,026 కోట్లకు చేరుకుంది. అఫర్డబుల్ మెడిసిన్స్ పోర్టుఫోలియో (జెనరిక్స్) విభాగం మంచి పనితీరును కనబరచటంతో పాటు, సీడీఎంఓలో వాణిజ్యపరమైన డెలివరీలు పెరగటం ఎంతగానో కలిసివచ్చిందని లారస్ ల్యాబ్స్ వ్యవస్థాపకుడు, సీఈఓ సత్యనారాయణ చావా తెలిపారు. జూన్ త్రైమాసికంలో సీడీఎంఓ విభాగం ఆదాయాలు 67 శాతం వృద్ధితో రూ.522 కోట్ల నుంచి రూ.870 కోట్లకు పెరగగా.. జెనరిక్స్ విభాగం ఆదాయం రూ.1.048 కోట్ల నుంచి రూ.1,156 కోట్లకు పెరిగింది. కాగా ఈ కాలంలో ఆర్ అండ్ డీ పెట్టుబడులు రూ.118 కోట్లుగా ఉన్నట్లు తెలిపింది. వైజాగ్ ప్లాంట్‌లో ఏపీఐ, ఫెర్మెంటేషన్ సామర్థ్యాలను పెంచేందుకు పెట్టుబడులను కొనసాగించనున్నట్లు వెల్లడించింది.

షమీని ఎవ్వరూ పట్టించుకోని స్థితికి తీసుకొచ్చారు: క్రిస్ శ్రీకాంత్

ఇంటర్నెట్ డెస్క్:

భారత సీనియర్ పేసర్ మహ్మద్ షమీ విషయంలో జట్టు యాజమాన్యం వ్యవహరిస్తున్న తీరుపై మాజీ కెప్టెన్ కృష్ణమాచారి శ్రీకాంత్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశాడు. ఒకప్పుడు భారత బౌలింగ్ దళానికి ప్రధాన అస్త్రంగా నిలిచిన షమీని ఇప్పుడు పూర్తిగా పక్కన పెట్టడం ఆశ్చర్యం కలిగిస్తోందని మండిపడ్డాడు. రానున్న వన్డే ప్రపంచ కప్ 2027కు భారత జట్టులో చోటు దక్కే ప్లేయర్ల గురించి చర్చిస్తున్న సందర్భంలో శ్రీకాంత్ ఈ వ్యాఖ్యలు చేశాడు. ప్రిన్స్ యాదవ్, గుర్నూర్ బ్రార్, మొహ్సిన్ ఖాన్.. వీరంతా మంచి బౌలర్లు. ప్రపంచ కప్ టోర్నీకి ఇంకా 15 నెలల సమయం ఉంది. ఈ యువ ప్లేయర్లకు ఇప్పుడే పక్కన పెట్టలేం. కానీ షమీ అసాధారణ బౌలర్. అతడిని టీమ్ మేనేజ్‌మెంట్ ఎవ్వరూ పట్టించుకోని స్థితికి తీసుకొచ్చింది. ఇది నన్ను ఆశ్చర్యానికి గురిచేస్తోంది' అని క్రిస్ శ్రీకాంత్ వెల్లడించాడు. 2023 వన్డే ప్రపంచ కప్‌లో 24 వికెట్లతో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచిన షమీ.. 2025 ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత భారత జట్టుకు ఒక్క మ్యాచ్ కూడా ఆడలేదు. దేశవాళీ క్రికెట్‌లో రాణించినప్పటికీ ఏ సిరీస్‌కూ ఎంపిక కాకపోవడం చర్చనీయాంశంగా మారింది.

-బుమ్రా ఉంటేనే..

2027 ప్రపంచ కప్‌లో భారత్ విజయావకాశాలు పూర్తిగా జస్ప్రీత్ బుమ్రా పైనే ఆధారపడి ఉంటాయని శ్రీకాంత్ అభిప్రాయపడ్డాడు. 'బుమ్రా వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్ చాలా కీలకం. అతడు భారత క్రికెట్‌కు దొరికిన అమూల్యమైన వజ్రం. బుమ్రా ఉంటేనే భారత్ ప్రపంచ కప్ గెలిచే అవకాశం ఉంటుంది. అతడు లేకపోతే మిగతా బౌలర్లతో అది చాలా కష్టం. అయితే దక్షిణాఫ్రికా పిచ్‌లపై ప్రసిద్ధ్ కృష్ణ, మహ్మద్ సిరాజ్ కూడా కీలక పాత్ర పోషించగలరు. అర్ష్‌దీప్ సింగ్‌కు తొలి రెండు ఓవర్లలో బంతి స్వింగ్ అయ్యే వరకు మాత్రమే ప్రభావం ఉంటుంది. ఆ తర్వాత అతడు పెద్దగా ప్రభావం చూపలేడు. ఇంగ్లండ్‌తో జరిగిన టీ20 సిరీస్‌లో కూడా తొలి ఓవర్ అద్భుతంగా వేసినా.. ఆ తర్వాత బ్యాటర్లు అతడిపై పూర్తిగా ఆధిపత్యం చెలాయించారు. అందుకే అతడు 50 ఓవర్ల ఫార్మాట్‌కు సరిపోడు' అని క్రిస్ శ్రీకాంత్ అభిప్రాయపడ్డాడు.

వైభవ్ సూర్యవంశీకి బౌలింగ్‌లో కూడా శిక్షణ- కోచ్ ఆసక్తికర వ్యాఖ్యలు

ఇంటర్నెట్ డెస్క్:

భారత యువ సంచలనం వైభవ్ సూర్యవంశీని ఆల్‌రౌండర్‌గా తీర్చిదిద్దేందుకు భారత యాజమాన్యం సిద్ధమైనట్లు తెలుస్తోంది. జింబాబ్వేతో రెండో టీ20కి ముందు బౌలింగ్ కోచ్ సునీల్ జోషి వైభవ్ భవిష్యత్తు గురించి మాట్లాడాడు. జింబాబ్వేతో తొలి టీ20లో 18 బంతుల్లోనే హాఫ్ సెంచరీ చేసి చరిత్ర సృష్టించిన వైభవ్‌పై ప్రశంసల వర్షం కురిపించాడు. ప్రస్తుతం అతడి బ్యాటింగ్‌పైనే పూర్తి దృష్టి పెట్టామని, అవకాశం వస్తే బౌలింగ్‌లో కూడా శిక్షణ ఇవ్వనున్న ట్లు తెలిపాడు. ముందుగా వైభవ్ బ్యాటింగ్‌ను మెచ్చు కోవాలి. అతడు అద్భుతంగా ఆడుతున్నాడు. అండర్ 19 ప్రపంచ కప్ ఫైనల్స్ నుంచి ఈ మైదానం అతడికి బాగా కలిసొచ్చింది. ప్రశాంతంగా, సునా యాసంగా పరుగులు సాధిస్తున్నాడు. బెంగళూరులోని బీసీసీఐ 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్' (జశీజు)లో అతడి బౌలింగ్ స్కిల్స్‌పై ప్రత్యేకంగా దృష్టి సారిస్తాం. అతడు బౌలింగ్‌లోనూ కుదురుకుంటే జట్టుకు మరింత ప్రయోజనకరంగా మారుతాడు' అని సునీల్ జోషి తెలిపాడు.

-సూర్యాంశ్ షెడ్గేపై ఒత్తిడి వద్దు

యువ సీమ్ ఆల్‌రౌండర్ సూర్యాంశ్ షెడ్గేను హార్దిక్ పాండ్యా, శివమ్ దూబేలతో పోల్చడం సరికాదని జోషి స్పష్టం చేశాడు. 'అంతర్జాతీయ స్థాయికి అలవాటు పడేందుకు యువ ఆటగాళ్లకు కొంత సమయం పడుతుంది. సూర్యాంశ్ ఇప్పుడిప్పుడే భారత జట్టులో తన స్థానాన్ని స్థిరపరుచుకుంటున్నాడు. అతడిలోని ప్రతిభను నమ్మి అవకాశాలు ఇవ్వాల్సిన అవసరం ఉంది. అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, హర్ష్ దూబె వంటి ప్లేయర్లకు బౌలింగ్ చేసే సామర్థ్యం ఉంది. ధారాళంగా పరుగులు ఇవ్వకుండా నియంత్రణతో బౌలింగ్‌లో చేసేలా వారితో నిరంతరం చర్చిస్తున్నాం' అని జోషి వెల్లడించాడు.

క్రీడలు

కామన్వెల్త్ గేమ్స్: భారత్‌కు తొలి పతకం
ఝుండూ కుమార్‌కు మోదీ అభినందనలు

ఇంటర్నెట్ డెస్క్:

గ్లాస్గో వేదికగా జరుగుతున్న కామన్వెల్త్ గేమ్స్ 2026లో భారత్ పతకాల ఖాతా తెరిచింది. బిహార్‌కు చెందిన పారా అథ్లెట్ ఝుండూ కుమార్ భారత్‌కు తొలి పతకాన్ని అందించాడు. పురుషుల హెవీవెయిట్ పారా పవర్ లిఫ్టింగ్ విభాగంలో కాంస్య పతకం సాధించాడు. కాగా ఈ విజయంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. అతడికి అభినందనలు తెలిపారు. 'కామన్వెల్త్ గేమ్స్ 2026లో హెవీవెయిట్ పారా పవర్ లిఫ్టింగ్‌లో కాంస్య పతకం సాధించిన ఝుండూ కుమార్ ప్రదర్శన అద్భుతం. ఆయనకు నా హృదయపూర్వక అభినందనలు. అపారమైన శక్తి, సంకల్పం, ఎన్నో ఏళ్ల క్రమశిక్షణతో కూడిన సాధనకు ఈ విజయం నిదర్శనం. ఎదురైన అన్ని సవాళ్లను అధిగమించి అంతర్జాతీయ వేదికపై దేశ ప్రతిష్ఠను నిలబెట్టారు. ఆయన విజయం కోట్లాది మంది భారతీయులకు స్ఫూర్తిగా నిలుస్తుంది' అని మోదీ ఎక్స్‌లో పేర్కొన్నారు. ఈ పోటీలో 190 కిలోల బరువును ఎత్తిన ఝుండూ.. 130.9 పాయింట్లతో మూడో స్థానంలో నిలిచాడు. ఫైనల్‌లో తొలి ప్రయత్నంలో 181 కిలోల బరువును సునాయసంగా ఎత్తిన అతడు.. రెండో ప్రయత్నంలో 190 కిలోలను లిఫ్ట్ చేశాడు. కానీ చివరి ప్రయత్నంలో 196 కిలోల బరువును ఎత్తేందుకు ప్రయత్నించి విఫలమయ్యాడు. దీంతో కాంస్య పతకంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. నైజీరియాకు చెందిన రిలువాన్ ఇద్రిస్ 132.8 పాయింట్లతో స్వర్ణ పతకం కైవసం చేసుకోగా, ఇంగ్లండ్‌కు చెందిన మాథ్యూ హార్డింగ్ 131.0 కిలోలతో రజత పతకం దక్కించుకున్నాడు. కేవలం 0.1 కిలో తేడాతో ఝుండూ రజత పతకాన్ని చేజార్చుకోవడం గమనార్హం.

మంచి పాత్రల కోసమే వేచి చూస్తున్నా పెళ్లికి కూడా తొందరలేదు: నిధి అగర్వాల్

సినిమా అవకాశాల కోసం తాను ఎప్పుడూ తొందరపడనని... జీవితంలో సినిమాలైనా, పెళ్లయినా దేనికీ హడావుడి పడేది లేదని నటి నిధి అగర్వాల్ స్పష్టం చేసింది. మంచి కథలు, అర్థవంతమైన పాత్రల కోసమే తాను వేచి చూస్తున్నానని తెలిపింది. 'ఈశ్వరన్', 'భూమి', 'కళగ తలైవన్' చిత్రాల తర్వాత తమిళంలో మళ్లీ నటించకపోవడానికి సరైన ప్రాజెక్ట్ రాకపోవడమే కారణమని చెప్పింది. నటనకు ప్రాధాన్యం ఉండే పాత్రలు చేయడానికి తమిళ చిత్రసీమ సరైన వేదిక అని వ్యాఖ్యానించింది.పవన్ కల్యాణ్‌తో 'హరి హర వీరమల్లు', ప్రభాస్‌తో 'ది రాజా సాబ్' వంటి భారీ చిత్రాల్లో నటించడాన్ని గొప్ప అదృష్టంగా భావిస్తున్నట్లు నిధి తెలిపింది. ప్రస్తుతం తెలుగు, హిందీ ప్రాజెక్టులతో బిజీగా ఉండటం వల్లే తమిళ సినిమాలకు కాస్త దూరమయ్యానని పేర్కొంది. వృత్తిపరంగా తాను ఎంతో కష్టపడతానని, అయితే మిగతా విషయాల్లో చాలా సోమరినని సరదాగా వ్యాఖ్యానించింది. అలాగే తనది చాలా సున్నితమైన మనస్తత్వమని, అందుకే భావోద్వేగాలను బయటకు చూపించనని తెలిపింది. ప్రస్తుతం మరో రెండు కొత్త ప్రాజెక్టులకు సంబంధించిన చర్చలు జరుగుతున్నాయని, త్వరలోనే వాటి వివరాలు వెల్లడిస్తానని నిధి చెప్పింది. ఇకపోతే ఆమె త్వరలోనే 'మిరాయ్' పార్ట్-2 తో పాటు హిందీ సైకలాజికల్ థ్రిల్లర్ 'ది ఇన్‌ఫ్లుయెన్సర్' చిత్రాల ద్వారా ప్రేక్షకుల ముందుకు రానుంది.

'కాన్ సిటీ' (నెట్ ఫ్లిక్స్) మూవీ రివ్యూ!

తమిళంలో అర్జున్ దాస్ కి మంచి క్రేజ్ ఉంది. తెలుగులోను ఆయన నటనకీ .. వాయిస్ కి ఫ్యాన్స్ ఉన్నారు. అలాంటి అర్జున్ దాస్ ప్రధానమైన పాత్రను పోషించిన సినిమానే 'కాన్ సిటీ'. హరీశ్ దురై రాజ్ దర్శకత్వం వహించిన ఈ సినిమాలో, అన్నా బెన్ .. యోగిబాబు .. వడివుక్కరసు కీలకమైన పాత్రలను పోషించారు. జూన్ 26వ తేదీన థియేటర్లకు వచ్చిన ఈ సినిమా, ఈ నెల 24వ తేదీ నుంచి 'నెట్ ఫ్లిక్స్'లో స్ట్రీమింగ్ అవుతోంది. తమిళంతో పాటు ఇతర భాషల్లోను అందుబాటులో ఉంది.శరవణన్ (అర్జున్ దాస్) ఓ ప్రభుత్వ ఉద్యోగి. శ్రీమంతుల కుటుంబానికి చెందిన ఐశ్వర్య (సాక్షి వైద్య) అతణ్ణి ప్రేమిస్తుంటుంది. వాళ్లిద్దరికీ వివాహం జరిపించాలనుకున్న ఆమె తండ్రి, ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంటాడు. అందుకు కారణం శరవణన్ కి గల అప్పు. సొంత ఇంటికోసం తల్లి చేసిన అప్పు తీర్చడం కోసం, శరవణన్ అవినీతికి పాల్పడటం మొదలుపెడతాడు. ఈ విషయంలో అతనికి 'సదా' సహకరిస్తాడు. ఇద్దరూ కలిసి పెద్ద స్థాయి మోసాలకు శ్రీకారం చుడతారు. ఇక 'మిత్ర' (అన్నా బెన్) నమ్మినవాడి చేతిలో మోసపోతుంది. గర్భవతిగా ఉన్న ఆమె, ఎలాంటి కష్టం చేయలేని స్థితిలో ఉన్న ఆమె .. అవినీతి మార్గాన్ని ఎంచుకుంటుంది. ఇళ్లు లీజ్ కి ఇప్పిస్తానని చెప్పి మోసం చేయడం మొదలుపెడుతుంది. అదే ప్రాంతానికి చెందిన జానకి (వడి ఉక్కరసు),తన కొడుకు 'జాకీ'(యోగిబాబు)తో కలిసి 'ట్రస్ట్' పేరుతో డబ్బులు వసూలు చేస్తూ ఉంటుంది. తాము చేస్తున్నది అన్యాయమని కొడుకు చెబుతున్నా ఆమె వినిపించుకోదు.ఇలా ముగ్గురూ అవినీతి మార్గంలో సంపాదిస్తారు. తమ మోసాలు బయటపడే సమయానికి వేరే ప్రాంతానికి పారిపోయి అక్కడ తలదాచుకుంటారు. ఆ సమయంలోనే 'మిత్ర' కొడుకు కిడ్నాప్ కి గురవుతాడు. కిడ్నాపర్ ఎవరో కాదు ఒకప్పుడు పోలీస్ ఆఫీసర్ గా ఉన్న కల్యాణ సుందరం (నందగోపాల్) అని తెలుసుకుంటారు. ఈ ముగ్గురూ చేసిన మోసాలు ఎలా బయటపడతాయి ? ఒక పోలీస్ ఆఫీసర్ కిడ్నాపర్ గా ఎందుకు మారతాడు? అవినీతి సొమ్మంతా ఏమైపోతుంది? అనేదే కథ. వితాన్ని ప్రభావితం చేసేవి అవసరాలు .. ఆపదలు.. అలవాట్లు. ఒక మనిషి దారితప్పడంలో ఇవే ప్రధానమైన పాత్రను పోషిస్తాయి. అవసరాలలో నుంచి .. ఆపదలలో నుంచి బయటపడాలంటే డబ్బు కావాలి. అలవాట్లు మానుకోలేని బలహీనతకు డబ్బుకి మించిన మందులేదు. అందువలన ఈజీ మని కోసం అలాంటివాళ్లు అక్రమ మార్గాలను అనుసరిస్తూ ఉంటారు. అలాంటి వాళ్ల జీవితం ఎలాంటి మలుపు తిరుగుతుంది అనేదే ఈ కథలోని ప్రధానమైన అంశం.అందంగా బ్రతకాలి .. అందరి కంటే గొప్పగా బ్రతకాలి అనే ఆశనే మనిషిని పెడత్రోవ పట్టిస్తుంది. మోసం చేసేవాడు డబ్బు పట్ల ఆశతోనే చేస్తాడు. మోసపోయేవాడు డబ్బు పట్ల ఆశతోనే మోసపోతాడు అనే సత్యాన్ని ఆవిష్కరించే ప్రయత్నాన్ని దర్శకుడు చేసిన తీరు ఆలోచింఎ జేస్తుంది. పెద్దవాళ్లు తమ 'కల' .. తమ 'ఆశ' .. అంటూ పిల్లలను అప్పుల పాలు చేసి, వాళ్ల చెడు మార్గంలో వెళ్లడానికి కారకులు అవుతున్నారంటూ చెప్పిన విధానం బాగుంది. అప్పులు .. అవస్థలు .. ఈజీమని కోసం నేరం దిశగా అడుగులు ఫస్టాఫ్ లో ప్రేక్షకుల ముందుకు వస్తాయి. ఆ నేరాలు చేసినందుకు బాధపడుతూ ఇక మారిపోవాలనుకున్న బ్యాచ్ కీ, గతంలో కంటే పెద్ద నేరం చేయవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. అప్పుడు వాళ్లు ఏం చేస్తారు? అనే దిశగా సెకండాఫ్ కొనసాగుతుంది. దర్శకుడు అల్లుకున్న కథ .. వేసుకున్న స్క్రీన్ ప్లే .. ప్రధానమైన నాలుగు పాత్రలను మలిచిన విధానం ఈ సినిమాకి హైలైట్ గా చెప్పుకోవచ్చు. ఈ కంటెంట్ లో కథనే హీరో. పరిస్థితులను బట్టి పాత్రలు పరిగెడుతూ ఉంటాయి .. సందర్భాన్ని బట్టి ప్రవర్తిస్తూ ఉంటాయి. అర్జున్ దాస్ మార్క్ ను చూపించాడనికి గానీ .. యోగిబాబు మార్కును చూపించడానికి గాని దర్శకుడు ప్రయత్నించలేదు. పరిస్థితులకు తగినట్టుగానే ఆ పాత్రలు ప్రవర్తిస్తాయి. సన్నివేశాలు కూడా సహజత్వాన్ని దాటుకుని వెళ్లకపోవడం మనం గమనించవచ్చు. అందరూ తమ పాత్రలలో ఒదిగిపోయారు. ఎవరూ కూడా నటిస్తున్నట్టుగా ఉండదు. అరవింద్ విశ్వనాథన్ ఫొటోగ్రఫీ .. సీన్ రోల్డన్ నేపథ్య సంగీతం .. అరుళ్ మోసెస్ ఎడిటింగ్ పెర్ఫెక్ట్ గా అనిపిస్తాయి.

విద్యార్థులకు అండగా నటి జ్యోతిక కేంద్ర మంత్రి రాజీనామాకు డిమాండ్

దేశవ్యాప్తంగా తీవ్ర దుమారం రేపుతున్న నీట్ (నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్) లీక్ వివాదంపై ప్రముఖ నటి జ్యోతిక స్పందించారు. విద్యార్థులు చేస్తున్న నిరసనలకు ఆమె సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ క్రమంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని ఆమె డిమాండ్ చేశారు.నీట్ పరీక్ష నిర్వహణలో తీవ్ర అక్రమాలు జరిగాయని, ప్రశ్నపత్రం లీక్ అయిందని ఆరోపిస్తూ దేశంలోని పలు ప్రాంతాల్లో విద్యార్థి సంఘాలు, యువజన బృందాలు ఆందోళనలు చేస్తున్నాయి. ఇటీవలే ఢిల్లీలో జరిగిన 'సంసద్ చలో' మార్చ్‌తో ఈ నిరసనలు మరింత ఉద్ధృతమయ్యాయి. 'కాక్‌రోచ్ జనతా పార్టీ' (సీజేపీ) మద్దతుతో వేలాది మంది విద్యార్థులు పార్లమెంట్ వైపు దూసుకెళ్లేందుకు ప్రయత్నించగా, పోలీసులు వారిని అడ్డుకొని పలువురిని అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనపై ప్రతిపక్ష నేతలు, విద్యావేత్తలు, సినీ ప్రముఖుల నుంచి విమర్శలు వెల్లువెత్తాయి.ఈ నేపథ్యంలో జ్యోతిక తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతా ద్వారా నిరసనకా రులకు సంఘీభావం తెలిపారు. "ధర్మేంద్ర ప్రధాన్ పదవి నుంచి తప్పుకోండి.. రాజీనామా చేయండి. నేను విద్యార్థులకు, మన దేశ భవిష్యత్తుకు అండగా నిలబడతాను. ప్రజాస్వామ్య భారతదేశం, విద్యా సంస్కరణల కు కట్టుబడి ఉన్నాను" అని ఆమె తన పోస్ట్‌లో పేర్కొన్నారు.ప్రస్తుత తరం యువత (జెన్-జెడ్) నిర్భయంగా, పారదర్శకంగా తమ గళం విప్పుతోందని, వారిని చూసి గర్విస్తున్నామని జ్యోతిక అన్నారు. ఈ ఉద్యమాన్ని ముందుండి నడిపిస్తున్న సీజేపీ నేతలు అభిజిత్ దీప్కే, సౌరవ్ దాస్‌తో పాటు విద్యా సంస్కరణల ఉద్యమకారుడు సోనమ్ వాంగ్‌చుక్‌లను ఆమె ప్రశంసించారు. "తల్లులుగా, మా పిల్లలను మీలా పెంచాలని కోరుకుంటున్నాం. మమ్మల్ని నిర్భయంగా మార్చినందుకు సీజేపీకి ధన్యవాదాలు" అని ఆమె రాసుకొచ్చారు. తమిళనాడులో చాలా ఏళ్లుగా నీట్‌పై తీవ్ర వ్యతిరేకత ఉన్న సంగతి తెలిసిందే. ఇప్పుడు జ్యోతిక ప్రకటనతో ఈ నిరసనలకు మరింత బలం చేకూరి నట్లయింది. ఇప్పటికే రాజకీయ నాయకులు, నటులు, విద్యావేత్తలు, పౌర సమాజ ప్రతినిధులు నీట్ పరీక్షా విధానంలో సంస్కరణలు తీసుకురా వాలని, పారదర్శకత పెంచాలని డిమాండ్ చేస్తున్నారు. జ్యోతిక ప్రకటన ఈ డిమాండ్లకు మరింత ఊతమిచ్చింది.

నార్త్, సౌత్ పరిశ్రమల తేడాల పై తమన్నా ఆసక్తికర వ్యాఖ్యలు!

సినీ ఇండస్ట్రీలో రెండు దశాబ్దాల సుదీర్ఘ ప్రయాణాన్ని పూర్తి చేసుకున్న మిల్కీ బ్యూటీ తమన్నా భాటియా... ఇటీవల 'ఫోర్బ్స్' ఇంటర్వ్యూలో ఉత్తరాది, దక్షిణాది చిత్ర పరిశ్రమల పనితీరుపై పలు ఆసక్తికర విషయాలను వెల్లడించారు. హిందీ సినిమాల్లో నటీనటులకు వైవిధ్యమైన పాత్రలను ఎంచుకునే స్వేచ్ఛ ఎక్కువగా ఉంటుందని, కేవలం గ్లామర్‌కే పరిమితం కాకుండా నటనకు ప్రాధాన్యం ఉన్న పాత్రల ద్వారా తమ ప్రతిభను చాటుకునే అవకాశం దక్కుతుందని ఆమె తెలిపారు. అదే సమయంలో దక్షిణాది చిత్రసీమ వాతావరణం భిన్నంగా ఉంటుందని వివరించారు. సౌత్ పరిశ్రమలో వాణిజ్య (కమర్షియల్) అంశాలకు, స్టార్ క్వాలిటీకి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తారని, కొందరు దీనిని పురుషాధిక్యతగా భావించినప్పటికీ తన దృష్టిలో అది కేవలం అక్కడి కమర్షియల్ సినిమా వ్యవస్థ అని స్పష్టం చేశారు. వీటిని విమర్శలుగా చూడకూడదని, ఇది తన వ్యక్తిగత అనుభవమని చెబుతూ... ఇండస్ట్రీలో సుదీర్ఘకాలం నిలదొక్కుకోవాలంటే కమర్షియల్, కథా ప్రాధాన్యమున్న పాత్రల మధ్య సమతుల్యత పాటించడం చాలా ముఖ్యమని చెప్పారు.కాగా, ఇటీవల హిందీలో వచ్చిన 'స్త్రీ 2' చిత్రంలోని 'ఆజ్ కీ రాత్' పాట యూట్యూబ్‌లో ఏకంగా 1 బిలియన్‌కు పైగా వ్యూస్ సాధించి రికార్డు సృష్టించడంతో తమన్నా జాతీయ స్థాయిలో మరోసారి విశేష గుర్తింపు సాధించారు. ప్రస్తుతం సౌత్, నార్త్ సినీ పరిశ్రమల పనితీరుపై తమన్నా చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారాయి.

Edited, Printed,Published and Owned by Vadla Madhusudhan chary, H. NO. 42-397 Anjaiah- Nagar, Behind Hanuman temple, ALLWYN COLONY Medchal Malkajgiri, Telangana 500037,
Printed at NALIVELLI EXPRESS, PUBLISHED FROM HNo1-1A9T-10,Main road, pattikonda kurnool, Andhrapradesh 518380, Cell.No.9966555449